నవతెలంగాణ
1
మహబూబ్‌నగర్
గురువారం ఫిబ్రవరి 8, 2024 www.navatelangana.com

పది నెలల పాప ఊపిరితిత్తుల్లోంచి గాజు తొలగింపు



మహబూబ్‌నగర్ : 10 నెలల చిన్నారి ఆడుకుంటూ ప్రమాదవశాత్తు మింగిన గాజు ముక్కను ఎస్ వీ ఎస్ వైద్యులు తొలగించారు. బుధవారం ఆస్పత్రిలో ఆపరేషన్ చేసి పాపను కాపాడారు. కర్నూల్ వాసులైన వారు గత జనవరిలో పాప ఆడు కుంటూ గాజు ముక్కను మింగేసిన వెంటనే స్థానిక ప్రైవేటు ఆసు పత్రికి తీసుకువెళ్లినట్లు తెలి పారు. ఆపరేషన్ చేసి తీసివేయడంలో అక్కడి వైద్యులు విఫలమైనట్లు తెలిపారు. అక్కడి నుంచి హైదరాబాద్కు తరలించి ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ఫిబ్రవరి 3న రెండవసారి ఆపరేషన్ చేసే ప్రయత్నంలో విఫలమైనట్లు వెల్లడించారు. దీంతో ఎస్‌వీఎస్ ఆసుపత్రిలో పనిచేస్తున్న పల్మనాలజిస్ట్ వెంకటేశ్వర్ రెడ్డిని సంప్రదించగా వెంటనే ఇక్కడికి తీసుకు రామని తెలిపారు. పాపకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి ఊపిరితిత్తుల్లో ఉన్న గాజు ముక్కను తొలగించి పాపను కాపాడి అందరి ప్రశంసలు అందుకున్నట్లు ఆస్పత్రి యజమాన్యం తెలిపింది. ఈ ఆపరేషన్ లో అనుభవజ్ఞులైన అన్ని విభాగాల హెచ్‌ఓడీలు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్‌కు వార్తపత్రికలు దోహదపడుతాయి : ఎమ్మెల్యే



హన్వాడ : పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల భవిష్యత్‌కు వార్తా పత్రికలు ఎంతో దోహదపడతాయని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు డిజిటల్ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రం లో గత ప్రభుత్వంలో పాలమూరు జిల్లా ఉత్తీర్ణత శాతాన్ని చూసినట్లయితే ఎక్కడు ఉంటుందని, నేడు అలాంటి పరిస్థితి ఉండకూడదని అన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణత శాతంలో పాలమూరు జిల్లా మొదటి స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థులు అంకితభావంతో ఒక లక్ష్యంతో చదువుకున్నప్పుడే జీవితంలో ఉన్నత స్థానానికి ఎదుగుతారన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి ప్రతి పాఠశాలలో గ్రంథాలయం కోసం లక్ష రూపాయలు కేటాయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రవీందర్ , డీఆర్ డీ ఏ పీడీ యాదయ్య , ఎంపీపీ బాలరాజ్, ఎంఈఓ రాజు నాయక్ , జిల్లా మండల కోఆప్షన్ మెంబర్లు అన్వర్ మన్నాన్, ఎంపీటీసీ కల్పన , కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి, కృష్ణయ్య యాదవ్ బుక్కి రాములు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో 'వెలుగులు'

- 'అభయ హస్తం' కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్
- గుడిసెల్లో వెలగనున్న బల్బులు
- సామాన్య మద్య తరగతి కుటుంబాలకు ఊరట
- శరతులను సదలించాలి : ప్రజాసంఘాలు



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ప్రభుత్వం ఇవ్వబోయే సంక్షేమ పథకాల కోసం ప్రజాపాలన అభయ హస్తం పేరుతో ఊరూర తీసుకున్న దరఖాస్తుల పరిశీలన పూర్తయ్యింది. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేయడానికి చర్యలు తీసుకుంటోంది. గుడెసె వాసులు, పెంకుటిళ్లకు సైతం బల్బుల వెలుగులు ఇవ్వనుండటంతో పేదలు, మద్య తరగతి కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. గృహాలకు ఉచిత విద్యుత్ ఇవ్వడం పట్ల జిల్లా వ్యాప్తంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు.అయితే కొన్ని శరతులు పెట్టి వినియోగ దారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ముఖ్యంగా తెల్లరేషన్ కార్డు ఉన్నవారికే 200 యూనిట్లు ఉచితం అంటూ అధికారులు చెబుతున్నారు. మరీ ముఖ్యంగా రేషన్ కార్డు ఆధార్‌కార్డుకు లింకై ఉండాలని చెబుతున్నారు. యునిక్ సర్వీసు నెంబర్లు పొందుపరిచి ఉండాలని, ముఖ్యంగా ఇప్పటి వరకు బకాయిలు ఉండ రాదని చెబుతున్నారు. ఒక కుటుంబానికి ఒక కనెక్షన్ మాత్రమే ఇస్తారట, ముఖ్యంగా రేషన్‌కార్డులు లేని వారికి ఇల్లు ఉన్నా..ఉచిత 200 యూనిట్ల పథకం వర్తించదని, గతేడాది 2,376 యూనిట్ల కంటే అధికంగా వినియోగం చేసి ఉండ రాదని చెబుతున్నారు. ముఖ్యంగా రేషన్ కార్డులు లేని వారికి సైతం కొత్తగా దరఖాస్తులు చేసుకోవాలని ప్రజా పాలనలో చెప్పారు. అయితే మరికొందరికి అయితే ఆవాసాలే లేవు. ఒకదానికి ఒకటి లింకయ్యి ఉన్న ఇళ్లు, రేషన్‌కార్డులు ముందుగా ఇవ్వాలని వినియోగ దారులు కోరుతున్నారు.

విద్యుత్ వినియోగదారుల్లో హర్షం..

ఆవాసాలకు ఉచిత విద్యుత్ సరఫరా చేయడంతో విద్యుత్ వినియోగ దారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 1126675 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నా యి. ప్రభుత్వం చెబుతున్న విధానాల ప్రకారం అయితే... ప్రతి ఇంటికి ఒక కనెక్షన్ ఇవ్వాల్సి ఉంది. కొత్తగా రేషన్‌కార్డులు ఇస్తే.. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటి వరకు తెల్లరేషన్ కార్డులు ఉన్నవారి నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. శరతులు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని వినియోగ దారులు కోరుతున్నారు.

సమస్యలు పరిష్కరించాలి..

చాలామందికి తెల్లరేషన్ కార్డులు లేవు. ప్రతి ఏటా ఉమ్మడి కుటుంబం నుంచి వేరుపడుతున్నారు. తెల్లరేషన్ కార్డుకు ఉచిత విద్యుత్‌కు లింకు పెట్టడం సరికాదని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక కార్డులో ఐదు మందికి మించి ఒకే ఇంటిలో నివసిస్తున్నారు. వీరంతా వేరు వేడే అవకాశాలు ఉన్నాయి. వీరికి ఉచిత విద్యుత్ అందేలా చర్యలు తీసుకోవాలి. ఉచిత విద్యుత్ పైన ఒక విదానపరమైన నిర్ణయాన్ని ప్రకటించాలని వలు పార్టీలు , ప్రజా సంఘాలు కోరుతున్నారు. ముఖ్యంగా ఆదీవాసీలు, చెంచులు, వలస జీవులకు ఇక్కడ రేషన్‌కార్డులు లేవు. వీరిని దృష్టిలో ఉంచుకొని విధానపరమైన నిర్ణయాలు మార్చి అందరికి ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలి.

16న సమ్మెను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి
- సీఐటీయూ, సీడబ్ల్యూఎఫ్ఐ జాతా ప్రారంభం



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

సమ్మె చేసి హక్కులు కాపాడుకుందాం అని , ఫిబ్రవరి 16న సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి కోరారు. బుధవారం తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ, సీడబ్ల్యూఎఫ్ఐ) ఆధ్వర్యంలో జాతాను సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి జిల్లా కేంద్రంలో జెండా ఊపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా 2009లో వచ్చిన భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డును ఎత్తివేయాలని కేంద్రప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం మతోన్మాద కార్పొరేట్ విధానాలను అవలంబిస్తూ, నిర్మాణ రంగంలో సంక్షోభం సృష్టించిందని, నిర్మాణరంగ సామాగ్రి సిమెంటు, స్టీలు, పెయింట్ ,ఉడ్, ఇసుకరాయి తదితర నిర్మాణ సామాగ్రీ ధరలు విపరీతంగా పెంచి నిర్మాణరంగ సంక్షోభానికి కారణమైందని అన్నారు. బీజేపీ విధానాలతో కార్మికులు మరింత నిరుపేదలుగా మారుతున్నారని, పెట్టుబడిదారులు కార్పొరేట్ దారులు వేలకోట్లకు పడగలెత్తుతున్నారని అన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అందకుండా బోర్డును నిర్వీర్యం చేస్తున్నారని. ఇంకో వైపున వేలాది క్లైంలు పెండింగ్లో ఉంచారన్నారు. బీమా కార్డులను రెన్యువల్ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, భీమా కార్డులు ఉన్న వారిని నిర్మాణ యాజమాన్యాలు పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిర్మాణ కార్మికులందరికీ బీమా కార్డులు ఇప్పించడానికి యాజమాన్యాలు, ప్రభుత్వం అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. సంఘం పరంగా కార్మికులను చైతన్యం చేయడానికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. కేంద్ర బీజేపీ విధానాల ఫలితంగా లేబర్ కోడ్స్ తెచ్చి సమ్మెకు పోరాట హక్కులను నిర్వీర్యం చేస్తుందని, కార్మిక హక్కులను హరించి 12 గంటల పని పెంచి తీవ్రమైన మానసిక వత్తిడి గురి చేస్తుందని విమర్శించారు. ప్రమాద బీమా ఆరు లక్షల నుంచి పది లక్షలకు పెంచాలని, పెళ్లి కానుక డెలివరీ కానుక రూ.30000 నుంచి లక్షకు పెంచాలని, సాధారణ మరణానికి ఇచ్చే లక్షను రెండు లక్షల పెంచాలని. ప్రమాదం జరిగినప్పుడు ఎన్నో రకాల ఆంక్షలు పెట్టకుండా ప్రతి కార్మికుడికి ఇన్సూరెన్స్ అందరకంగా చర్యలు చేపట్టాలని ,పై వాటి పరిష్కారాన్ని కోసం ప్రభుత్వంపై పోరాడుతున్న సంఘాలన్నీ ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె జరగబోతుందని ఇందులో నిర్మాణరంగా కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని, ఆ రోజు పనులు బంద్ చేసి ప్రదర్శన సభల్లో పాల్గొని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కన్వీనర్ రాజ్కుమార్, నందు, ప్రవీణ్, రాజు, శ్రీను కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం పాలనలో ..
కార్మికులకు కష్టాలు, కన్నీలే : పీ.సురేష్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

పదేళ్ల కేంద్ర ప్రభుత్వ మోడీ పాలనలో కార్మికులకు కష్టాలు, కన్నీళ్లు,శ్రమ దోపిడీ, నయా సంక్షేమ పథకాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆరోపించారు. కేంద్ర కార్మిక సంఘాలు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని కాంక్షిస్తూ బుధవారం మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నేతృత్వంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీ.సురేష్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అసంఘటిత కార్మికులు, రైతు, కూలీలు కనీస వేతనాలు నోచుకోక తీవ్రమైన శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక పోరాటాల ఫలితంగా కార్మిక వర్గం సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ సర్కార్ 44 చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి కార్మికుల హక్కులను కాలగర్భంలో కలిపారని, కార్పొరేట్ బహుళ జాతి కంపెనీ యాజమాన్యాలు దేశ సంపదను దోచుకునే విధంగా ఎర్ర తివాచీలు పరిచారన్నారు. రైతు నల్ల చట్టాలను తెచ్చి రైతు జీవితాలకు ఉరితాళ్లు పేనుతున్నారన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని ఎత్తివేసేందుకు కుట్రలు చేస్తుందని ఆరోపించారు. లాభాల బాటలో పయనిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేట్ పరం చేస్తుందని, రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులను ఉల్లంఘిస్తూ నయా దేశభక్తి ముసుగులో ప్రజాస్వామ్య వ్యవస్థ పై మతం పేరా దేవుని పేరుతో రాజకీయాలను కలుషితం చేస్తూ రాజకీయ లబ్ధి పొందేందుకు తెరలేపారన్నారు.కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ16న భారతదేశ వ్యాప్తంగా కార్మిక సమ్మె గ్రామీ ణ భారత్ బందును నిర్వహిస్తున్నదని, ఈసమ్మెతో కేంద్ర ప్రభుత్వ పతనం తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా కార్మికులకు కనీస వేతనాలు రూ. 26 వేలకు పెంచాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి బ్రాంచ్ నేతలు,కార్మికులు బి.చెన్నయ్య, మొగులన్న, దేవానంద్, నరసింహ, బాల కో టి, రామకృష్ణ, నైసన్, శ్రీనివాస్, మహేష్, యాదయ్య,సువర్ణ, ఎల్లమ్మ, చంద్ర కళ, పద్మ, నాగలక్ష్మి, వెంకటమ్మ సంధ్య, లక్ష్మి, ఇందిరా, చిట్టెమ్మ, వసంత తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త బంద్‌ను జయప్రదం చేయండి

హన్వాడ : రైతులు, కూలీల సమస్యల పరిష్కరించాలని ఫిబ్రవరి 16న నిర్వహించనున్న దేశవ్యాప్త గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చింది. బుధవారం మాదారం ,కృష్ణంపల్లి గేట్ తండా ,గుండాల గ్రామాలలో గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మయ్య హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఎరువులు , విత్తనాలు సబ్సిడీ ధరకు ఇవ్వాలన్నారు. ఢిల్లీలో రైతు పోరాటాల సందర్భంగా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు. ఈ సారి బడ్జెట్లో ఉపాధి పనికి నిధులు తగ్గించాలన్నారు. కూలీలకు 200 రోజులు పని కల్పించాలని రోజుకు 600 రూపా యలు కూలీలకు వేతనం చెల్లించాలని అన్నారు. గ్రామీణ బంధు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం. కుర్మయ్య, మండల అధ్యక్షులు మొగులయ్య , నాయకులు వెంకటయ్య రైతు సంఘంమండల నాయకులు రమణయ్య , గోపాల్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రేఖమయ్య , రాములు, పాండు పాల్గొన్నారు.

ఎంపీ టికెట్ స్థానికులకు కేటాయించాలి : మున్నూర్ రవి



నవ తెలంగాణ - మహా బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మహబూబ్ నగర్ ఎంపీ టికెట్‌ను స్థానిక అభ్యర్థులకే కేటాయించాలని, అన్ని రాజకీయ పార్టీలు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించాలని మహబూబ్‌నగర్ అభివృద్ధి ఫోరం చైర్మన్ మున్నూరు రవి కోరారు. మహబూబ్ నగర్ ఎంపీ టికెట్ ను స్థానికుల కేటాయించాలని డిమాండ్ చేస్తూ బుధవారంమహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల భవనంలో మహబూబ్ నగర్ డెవలప్మెంట్ ఫోరమ్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ డెవలప్ చైర్మన్ మాట్లాడుతూ ఇప్పటివరకు స్థానికేతరులైన ఎంపీలు మహబూబ్‌నగర్ నుంచి ప్రాతినిధ్యం వహించడంతో ఈ ప్రాంత సమస్యలను గాలికి వదిలేసి వాళ్లు ఢిల్లీకి పరిమితమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటు సభ్యుడు పరిధిలో వందల స్కీములు ఉంటాయని వీటిని గ్రామీణ ప్రాంత యువతకు అందేలా చేస్తే గ్రామ స్వరాజ్యం స్థాపితం అవుతుందని ఆశాభవం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతమైన పార్లమెంటు సభ్యులు స్థానికులు అయితేనే ఈ ప్రాంతానికి న్యాయం జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. మహబూబ్‌నగర్ పార్లమెంటు స్థానం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు 17 సార్లు ఎన్నికలు జరగగా కేవలం ఇద్దరంటే ఇద్దరు మాత్రమే ఈ ప్రాంతం నుంచి వచ్చిన వారు ఎంపీ అయ్యారని గుర్తుచేశారు. ప్రధాన రాజకీయ పార్టీలన్నీ స్థానికేతరులు అనే ఎంపీ అభ్యర్థులుగా ఎంచుకోవడం వెనుక బలమైన కారణాలు రెండే రెండు ఉన్నాయని, ఒకటి డబ్బు, మరొకటి మద్యం విచ్చలవిడిగా పంచె నేతలనే గుర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికేతరైన వారు ఎంపీలుగా గెలిచి ఢిల్లీలో కూర్చోవడంతో ఈ ప్రాంత ప్రజలు ఉపాధి కరువై పొట్ట చేత పట్టుకొని వలసలు వెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికేతరులైన వారు ఇక్కడ ఎంపీలుగా గెలిచిన తర్వాత ప్రజల ఇబ్బందులు తెలుసుకోవడానికి కనీసం ఒక క్యాంపు కార్యాలయం కూడా ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవాచేశారు. అన్ని రాజకీయ పార్టీలు తమ స్వార్థం వీడి స్థానికులైన అభ్యర్థులకే ఎంపీ టికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానికులకు ఎంపీ టికెట్లు కేటాయిస్తే ఈ ప్రాంత ప్రజల అమితమైన ఆదరణతో వాళ్ల గెలవడమే కాకుండా గెలిచిన వారు కూడా ఇక్కడి సమస్యలపై వారికి పూర్వ అవగాహన ఉన్నడంతో అభివృద్ధి జరుగుతుందని గుర్తు చేశారు ఎంపీలుగా గెలిచిన వారికి లక్షలాది రూపాయల వేతనం కింద చెల్లించడంతో పాటుగా ఇతరత్రా సౌకర్యాలు కల్పిస్తున్నదని... ప్రజలకు సేవ చేయకుండా తప్పించుకు తిరిగే వారికి ఇలాంటి అంటూ ఆయన నిగ్గదీశారు. స్థానికులకు ఎంపీ టికెట్ ఇవ్వాలని ఉద్యమాన్ని వ్యాపింప జేస్తామని.. త్వరలోనే అన్ని రాజకీయ పార్టీ అధినేతలను కలిసి వినతిపత్రాలు ఇస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సారంగి వినయ్ కుమార్ గౌరవ అధ్యక్షులు సాజిదా సికిందర్, సామాజిక ఉద్యమకారురాలు , సీనియర్ జర్నలిస్ట్ పటేల్ వెంకటేష్ , ఎండీఎఫ్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ మాసి ఉద్దీన్, మాజీ కౌన్సిలర్, ఎండీఎఫ్ మైనర్టీ అధ్యక్షులు మునంగి వెంకటేష్, ముదిరాజ్ సేవ సమితి అధ్యక్షులు బలగం పూర్ణచందర్ గౌడ్ , వరల్డ్ హ్యూమన్ రైట్స్ కమిషన్ జాతీయ అధ్యక్షులు మహమ్మద్ సమీర్, దేవరకద్ర ఎండీఎఫ్ కన్వీనర్ ఓంకార్ , విద్యార్థి నాయకుడు, కులసంఘాల సభ్యులు పాల్గొన్నారు.

అమ్మాయిల రక్షణ బాధ్యత ప్రభుత్వాలదే

- ఎస్ఎఫ్ఐ జాతీయ నాయకురాలు మమత
- నూతన జిల్లా గర్ల్స్ కమిటీ ఎన్నిక



మహబూబ్ నగర్ : చదువుల కోసం బయటికి వచ్చే అమ్మాయిలకు రక్షణ బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందని ఎస్ఎఫ్ఐ జాతీయ నాయకురాలు మమత అన్నారు. మంగ ళవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ నూతన గర్ల్స్ కన్వెన్షన్ నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ అమ్మాయిల చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. మహిళా కళాశాల హాస్టల్ లో ఉండే విద్యార్థులకు ప్రభుత్వం మెడికల్ కిట్స్ పంపిణీ చేయాలని , విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. తక్షణమే ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాలలో టైలర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. లేనిచో చలో కలెక్టరేట్ ముట్టడిస్తామని పిలుపునిచ్చారు. హాస్టల్ విద్యార్థు లకు మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్ ఎఫ్ ఐ నూతన గర్ల్స్ కమిటీ ఎన్నిక 17 మందితో జిల్లా కమిటీ 6 మందితో ఆఫీస్ బేరర్స్ ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లా కన్వీనర్ గా రాధిక కో కన్వీనర్ గా రమా దేవి, ప్రసన్న, శిరీష, సరిత, రాధా, ఎన్నికయ్యారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రశాంత్, జిల్లా అధ్యక్షుడు భరత్, నాయకుడు ఈశ్వర్, నందు, రాము, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

గుండె జబ్బుకు అధునాతన వైద్యం

- సుశ్రుతలో కార్డియాక్ సెంటర్ ప్రారంభం



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న గుండె జబ్బులకు అధునాతన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని ఐఎండీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రామ్మోహన్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సుశ్రుత ప్రజా వైద్యశాలలో కార్డియాక్ సెంటర్‌ను ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి ,డాక్టర్ ప్రతిభాతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే సుశ్రుత ప్రజా వైద్యశాల డాక్టర్లు ప్రజాసేవ లక్ష్యంగా అతి తక్కువ వైద్య ఖర్చులతో వివిధ విభాగాలలో పేదలకు వైద్య సేవలు అందిస్తున్న విషయం మీ అందరికీ తెలుసు అని అన్నారు. ప్రస్తుతం ప్రారంభమైన కార్డియాక్ సెంటర్లు అత్యాధునిక వైద్య సేవలు అందుబా టులోకి వచ్చాయని తెలిపారు. డాక్టర్ భరత్ కుమార్ గౌడ్ ద్వారా ఈసీజీ, 2 డి ఎకో, టి.ఎం.టి, ఎంజీ యోగ్రామ్, యాంజియో ప్లాస్టి, పేస్ మేకర్, ఇతర గుండె ఆపరేషన్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. వివిధ పరీక్షలు కేవలం ఈ యంత్రం ద్వారా ఐదు నిమిషాల్లో తెలిసిపోతుందన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ రాజ్యసభ సభ్యులు మధు ప్రభుత్వ న్యాయవాది న్యాయవాది జనార్దన్, సీనియర్ నాయకులు ఆర్ రామ్ రెడ్డి , ఎస్ డబ్ల్యూ ఎఫ్ రీజినల్ కార్యదర్శి వీరాంజనేయులు, డాక్టర్ విజయకాంత్ తోపాటు పట్టణంలోని వివిధ ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లు పాల్గొన్నారు.

జేపీఎన్‌సీఈకి అటానమస్ గుర్తింపు

మహబూబ్‌నగర్ : జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న జయప్రకాష్ నారాయణ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలకు అటానమస్ గుర్తింపు రావడం ఎంతో గర్వంగా ఉందని జై ఎన్ టీయూ మాజీ వైస్ ఛాన్సర్ డాక్టర్ తులసీరామ్ దాస్ అన్నారు. బుధవారం కళాశాల ఆడిటోరియంలో చైర్మన్ రవికుమార్ అధ్యక్షతన అటానమస్ గుర్తింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఛాన్సర్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ విభాగంలో కళాశాల యజమాన్యం పట్టుదల ఎందరోహి ఇంజనీర్లను తయారు చేసిన చరిత్ర ఉండడం వల్ల ఈ గుర్తింపు వచ్చిందన్నారు. చైర్మన్ రవికుమార్ మాట్లాడుతూ కళాశాల ప్రారంభం నుంచి క్రమశిక్షణతో ఎందరో విద్యార్థులను ఉత్తమ ఇంజినీరులుగా తీర్చిదిద్దామని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలో అటానమస్ గుర్తింపు తమ కళాశాలకు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది మనోహర్ రెడ్డి ఇతర డైరెక్టర్లు పాల్గొన్నారు.



బీ.ఆర్.ఎస్ అవినీతిపై జ్యుడిషియల్ విచారణ

- దేవరకద్ర ఎమ్మెల్యే , జిల్లా అధ్యక్షులు జీ.ఎం.ఆర్
- ఉమ్మడి జిల్లాలోని ప్రాజెక్టులు కాంగ్రెస్ కట్టినవే
- కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్ష



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

గత పది ఏళ్ల తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బీ ఆర్ ఎస్ ప్రభుత్వ పై త్వరలో జ్యుడీషియల్ విచారణ జరుగుతుందని దేవరకద్ర శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీ. మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల పాలనలో బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు చేసిన అవినీతి అక్రమాలపై జ్యుడీషియల్ విచారణ జరిపిస్తామని అన్నారు. గత ప్రభుత్వం ప్రతి ఇంటికి తాగునీరు ఇచ్చామని చెప్పుకుని మిషన్ భగీరథ కాదు అది అవనీతి భగీరథ అని ఆరోపించారు . 1000 లక్షల కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి వలనే పగుళ్లు రావడం, బ్యారేజీ కుంగిపోవడం జరిగిందన్నారు. వారి పాలనలో చేపట్టిన ప్రతి పథకంలో అవినీతి జరిగిందని, ఈ విషయాలన్ని స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధారలతో బయటపెడుతుంటే తట్టుకోలేని కేసీఆర్ కృష్ణా జలాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. మీరు మీ అల్లుడే స్వయంగా అసెంబ్లీలో చర్చించి రూ.500 కోట్లు కృష్ణ రివర్ బోర్డుకు అప్పజెప్పలేదని ప్రశ్నించారు. 60 శాతం భూభాగం తెలంగాణలో ఉన్న కృష్ణానది నాగార్జునసాగర్ పైకి ఆంధ్ర పోలీసులు తరబడి ఆక్రమించుకుంటే ఏమి చేశావని వారు ప్రశ్నించారు.. నీ పాలనలో తెలంగాణ సెంటిమెంటు పేరుతో అవినీతి అరాచకం జరిగిందని ఆరోపించారు. ప్రజలు తరిమి కొట్టిన ఇంకా మీకు బుద్ధి రాలేదా అని అన్నారు. మరోసారి తెలంగాణ సెంటిమెంట్తో ప్రజలను రెచ్చగొట్టేందుకే నల్గొండలో సభ ఏర్పాటు చేస్తున్నారని, ముందు మీరు కాళేశ్వరం ప్రాజెక్టుపై మాట్లాడిన తర్వాత నల్గొండ సభకు రావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్షవర్దన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జూరాల బీమా కల్వకుర్తి కోయిల్ సాగర్ ఈ ప్రాజెక్టులు కాంగ్రెస్ ప్రభుత్వంలో కట్టినవని గుర్తు చేశారు. అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిని ఒప్పించి ప్రస్తుతం పరిపాలిస్తున్న రేవంత్ రెడ్డి నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం నికి జీవో 69 ద్వారా అనుమతి తీసుకువస్తే కేవలం రాజకీయ కక్షతో ఆపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగిలిపోయిన పనులు పూర్తి చేసేందుకు, కోయిల్ సాగర్ ఎత్తిపోతల పథకం నిలిచిపోయిన కొడంగల్ - నారాయణపేట ఎత్తిపోతల పథకానికి త్వరలో అనుమతులు వస్తున్నాయని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని బీఆర్ఎస్ మాజీ మంత్రులు , ఎమ్మెల్యేలు ముందుగా మీరు చేసిన తప్పులను ఒప్పుకొని ప్రజలకు వాస్తవ విషయాలు చెప్పాలని హితవు పలికారు. ఈ సమావేశంలో సత్తూరు చంద్రశేఖర్ గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ సిజే బెనహర్, రాములు యాదవ్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

మీ సేవలో సర్టిఫికెట్ కోసం కష్టాలు



బాలానగర్ : ప్రతినెల మహబూబ్‌నగర్‌లో జరిగే సదరన్ సర్టిఫికెట్ కోసం వికలాంగులు మీ సేవలో గుర్తింపు పత్రం తెచ్చు కోవాలని టైం కేటాయించడంతో వికలాంగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఒంటిగంట నుంచి రెండు గంటల వరకు ప్రభుత్వం టైం కేటాయించడంతో ఒక్కొక్క వికలాంగునికి పది నిమిషాలు టైం తీసుకోవడంతో అనేకమంది వికలాంగులు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. వికలాంగుల సర్టిఫికెట్ మీ సేవలో తీసుకొని వెళ్తేనే మహబూబ్‌నగర్లో వైద్యాధికారులు సర్టిఫికేట్‌ను ధ్రువీకరిస్తారు, లేనిపక్షంలో పెన్షన్ రద్దవుతుంది. బుధవారం ఉదయం మీ సేవ ముందు ఉదయం 6 గంటల నుంచి వృద్ధులు, వికలాంగులు , మానసిక వికలాంగులు క్యూ లైన్ కట్టారు. ఒంటిగంటకు ఆన్లైన్ ఆన్ కావడంతో రెండు గంటలకు ఆన్లైన్ నిలిపివేశారు. దీంతో కేవలం 20 మందికి మాత్రమే గుర్తింపు వచ్చింది మిగతా 50 మంది తిరిగి గమ్యాలకు వెళ్లిపోయారు. ప్రభుత్వం పెంచిన పింఛన్ పథకం కొత్త పింఛన్ దారులకు మాత్రమే వర్తిస్తుందని ఆన్లైన్లో ప్రకటించడంతో వికలాంగులు మాత్రం అనేక ఇబ్బందులు పడుతున్నారు. మీసేవ నిర్వాహకులు పురుషోత్తం రెడ్డి ఒకరి తర్వాత ఒకరూ బుక్ చేసుకోవాల్సిందిగా కోరారు.

సేవాలాల్ జయంతిరోజు సెలవు ప్రకటించాలి

బాలానగర్ : మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధ్వర్యంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి ఈ నెల 15వ తేదీన సేవాలాల్ జయంతి సందర్భంగా ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని బుధవారం తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు జరగబోయే తమ గిరిజన ఆరాధ్య దేవుడు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిన ప్రభుత్వం అధికారకంగా సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఇందులో బాగంగా జాతా వత్ మోహన్ నాయక్ అధ్యక్షుడు బాలానగర్ సబావత్ కుమార్ నాయక్ అధ్యక్షుడు,శ్రీను నాయక్ మాజీ సెల్ ప్రెసిడెంట్ ,లక్ష్మీ మాజీ మహిళా మోర్చా అధ్యక్షురాలు , నందు, ప్రసాద్, నర్సింహ,హరియ, తదితరులు వినతి పత్రం అందించారు . మీరు ఇచ్చిన వినతి పత్రాన్ని జిల్లా అధికారులకు పంపిస్తానని మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.

నవ తెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
2
గురువారం | ఫిబ్రవరి 08, 2024 | www.navatelangana.com

కాజా కుతుబుద్దీన్ మరణం తీరని లోటు

నవతెలంగాణ-వనపర్తి రూరల్



ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా చైర్మన్ కాజా కుతుబుద్దీన్ మరణం తీరని లోటని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ అన్నారు. ఈయన తహసిల్దార్‌గా పనిచేసి రిటైర్మెంట్ తీసుకొని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా చైర్మన్‌గా ఉంటూ ఎనలేని సేవలు అందించారన్నారు. సామా జిక సేవలో విశ్రాంతి సమయంలో కూడా వయసు తో నిమిత్తం లేకుండా అందరితో కలిసి మెలిసి ఉంటూ అందరినీ కలుపుకుంటూ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ లక్ష్యాలను, సామాజిక సేవలను ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కమిటీ ద్వారా ముందుకు తీసుకెళ్తూ అందరి చేత ప్రశంసలు పొందిన వ్యక్తి అని అటువంటి వ్యక్తి మన ముందు లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఆయన వివిధ సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పనిచేసేవారని ఆయన ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలిపారు.

రాష్ట్రస్థాయి అవార్డులకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-వనపర్తి రూరల్

తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మార్చి 8న ప్రభుత్వ పరంగా జరుపుకోవడం జరుగుతుందని దీనిలో భాగంగా మహిళా శిశు వికలాంగుల, వయో వృద్ధుల శాఖ వారు వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన మహిళలు సామాజిక ఆర్థిక సాధికారతలో కృషి చేసిన వారికి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి అవార్డుల ప్రధానం చేస్తుందని, ఆసక్తి అర్హత గల ప్రముఖ మహిళలు దరఖాస్తులు మెయిల్ పంపాలని లేదా దరఖాస్తు ప్రతిని కమిషనర్ WD&CWD, H.No.8-3-222 వెంగల్ రావు నగర్ డిసైడ్ మధుర నగర్ మెట్రో స్టేషన్ అమీర్పేట్ హైదరాబాద్ 500018కు ఈనెల 20లోగా పంపాలని, జిల్లా మహిళా శిశు వికలాంగుల, వయోవృద్ధుల శాఖ అధికారి రామ మహేశ్వర్ రెడ్డి తెలిపారు నమూనా దరఖాస్తుకై జిల్లా సంక్షేమ అధికారి ఐడిఓసి కలెక్టర్ కార్యాలయం నందు పొందగలరని ఆరు తెలిపారు దరఖాస్తు తో పాటు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు జతచేయాలని వారు తెలిపారు




మైనింగ్ మాఫియాకు అడ్డుకట్ట

- ఒక జేసీబీ, ఐదు ట్రాక్టర్లు స్వాధీనం

నవతెలంగాణ-వనపర్తి రూరల్

జిల్లాలో మైనింగ్ మాఫియా దందా అడ్డు అదుపు లేకుండా పోయింది. ప్రభుత్వానికి రావలసినటువంటి రాబడిని ఇలాంటి మాఫియా చేతిలో ఉండడం ప్రభుత్వనికి గండి ఏర్పరచడమేనని మైనింగ్ ఏడీ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం వనపర్తి జిల్లా పరిధిలోని గోరగుట్ట సూర్యచంద్ర స్కూల్ దగ్గర నాగవరం పరిధిలో గుర్తు తెలియని వ్యక్తులు ఒక జేసీబీ సహాయంతో మట్టిని తీసుకెళ్తున్న క్రమంలో అక్కడికి వెళ్లి జేసీబీని, ఐదు ట్రాక్టర్లను ఎమ్మార్వోకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిమిషన్ లేకుండా మట్టిని తరలించినట్లయితే 379 ప్రకారం క్రిమినల్ కేసు, ఆరు నెలల జైలు, రూ.25వేల జరిమానా విధించవలసి ఉంటుందని, ఇక మీదట ఎవరైనా దొంగతనంగా తీసుకెళ్లినట్లయితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. దీనిపై కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ చాలా సీరియస్‌గా ఉన్నారని, ఎంత పెద్ద వారినైనా ఉపేక్షించేది లేదని, జిల్లాలో చాలాచోట్ల ఇలాంటి దొంగతనాలకు పాల్పడుతూ పబ్బం కడుపుకుంటున్న వారిపై సీరియస్ యాక్షన్ తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు నాలుగు నెలల నా సమయంలో నాలుగు లక్షల రూపాయల ఫైన్ కట్టించామని ఆయన తెలిపారు. అదేవిధంగా ఇసుకను అక్రమంగా తరలించే వారిపై తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ యాక్ట్ 1966 ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈరోజు రెండు టీములుగా విడిపోయి రైడ్ చేయడం జరిగిందని, ఇకనుంచి దాడులు తీవ్రం చేస్తామని ఇలాంటి మాఫియాపై పాల్పడెటటువంటి వారిపై తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు.

దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-వనపర్తి రూరల్

2024-25 విద్యా సంవత్సరానికి గాను బెస్ట్ అవలేబుల్ స్కూల్ పథకానికి కొత్తగా ఆసక్తిగల పాఠశాలల యాజమాన్యం నుండి దరఖాస్తులు కోరడమైనదని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి నుషిత తెలిపారు. జిల్లాలో ఆరు బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు ఉన్నాయని కొత్తగా ఎవరైనా బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకానికి ఆసక్తి కలిగి ఉన్నటువంటి వారు దరఖాస్తు చేసుకోవచ్చని షెడ్యూల్డ్ కులాల రెసిడెన్షియల్, డే స్కాలర్స్ బాలబాలికను చేర్చుకొనుటకు గాను ఆసక్తిగల పాఠశాలల నుండి దరఖాస్తులు కోరడం జరుగుతున్నాయని ప్రభుత్వ నిబంధనల మేరకు మౌలిక సదుపాయములు కలిగియున్న పాఠశాలలు గత ఐదు సంవత్సరాల నుండి 10వ తరగతి ఉత్తీర్ణత శాతం 100 శాతం కలిగివున్న పాఠశాలల యాజమాన్యం వారు ఈ ఎంపికకు అర్హులని బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం కింద ఎంపికైన విద్యార్థుల ఫీజు రెసిడెన్షియల్ కు 42,000 డేస్ కలర్స్‌కు రూ.28వేల ఇవ్వబడునని ఆమె తెలిపారు. ఆసక్తి గల పాఠశాలల యాజమాన్యం తమ దరఖాస్తులను ఈనెల 29 సాయంత్రం 5గంటలలో పల కార్యాలయ పని దినములలో జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయం వనపర్తి నందు సమర్పించవలెనని ఆమె తెలిపారు. రెన్యువల్ యాజమాన్యం వారు ఆరు సంవత్సరాలు పూర్తి చేసిన వారు ఎస్ఎల్‌సి ఎంపిక చేయబడునని దరఖాస్తు విధానం, ఇతర వివరాలకు జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయం వనపర్తి నందు సంప్రదించాలని ఫోన్ నెంబర్ 9441030602 ను సంప్రదించాలని ఆమె కోరారు.

పెద్దమందడి ఎస్ఐగా శివకుమార్

నవతెలంగాణ-వనపర్తి రూరల్



వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పెద్దమందడి మండల ఎస్సైగా శివకు మార్ పూర్తి బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి సామరస్యం నెలకొల్పేలా చేస్తానని చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని చట్టం ముందు అందరూ సమానులేనని వారు తెలిపారు.

శ్రీరంగాపురంకు రూ.కోటి 35లక్షల నిధులు

నవతెలంగాణ-వనపర్తి రూరల్

శ్రీరంగాపురం మండలానికి రూ.కోటి 35 లక్షల నిధులు మంజూరు చేశారని వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, శ్రీరంగా పురం మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాములు యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని గ్రామాలలో అభివృద్ధి కొరకు అందరూ కలిసి పాటుపడాలని మన ప్రాంత అభివృద్ధి కొరకు మన ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని రాబోయే రోజులలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించారని వారన్నారు. నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



వనపర్తి రూరల్ : జిల్లా కేంద్రంలోని పదవ వార్డులో కావాలి బాలమ్మ అనారోగ్యంతో మరణించింది. అవార్డు కౌన్సిలర్ జయసుధ మధు గౌడ్ ఎమ్మెల్యే తోడి మెగా రెడ్డికి సమాచారం తెలుపగా ఆయన వెంటనే స్పందించి దహన సంస్కారాల నిమిత్తం రూ.5వేల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ సమన్వయకర్త లక్కాకుల సతీష్, పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్‌తో పంపించారు. వారు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆమె పార్థివదహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ఇచ్చి మీ కుటుంబానికి కాంగ్రెస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారికి హామీ ఇచ్చారు. లక్ష్మీ రవి యాదవ్, డి.వెంకటేష్, రంజిత్, పాలరవి ఉన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు డ్రామాతో కేసీఆర్

వనపర్తి రూరల్ : రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్త డ్రామాతో తెరలపారని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఎంఏ.ఖాద ర్పాషా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్ని కల ముందు ఎన్ని గ్రామాలు చేసిన ప్రజలు నమ్మరని బీఆర్ఎస్ నాయకులు తమ ఉనికి కోసం అసభ్య పదజాలంతో రేవంత్‌రెడ్డిపై మాట్లాడుతున్నారన్నా రు. గత పదేండ్ల పాలనలో కృష్ణా జలాల న్యాయమైన వాటా కోసం కొట్లాడ కుండా ఇప్పుడు నల్గొండ సభ పేరుతో ప్రజల మధ్యన సెంటిమెంట్ పేరుతో నాటకమాడుతున్నారన్నా రు. కల్వకుంట్ల కుటుంబం చేసిన అవినీతి ఎక్కడ బయటపడి కేసులు నమోదు అవుతాయనే భయంతో బ్రతుకుతున్నారన్నారు. మీ నాయకులు పార్టీ దండాలు పెట్టిన ప్రజలు మిమ్మల్ని నమ్మరని రేవంత్ రెడ్డి గురించి అసభ్యంగా మాట్లాడితే ఊరుకునేది లేదని ఆయన అన్నారు.

ప్రసూతి మరణాల రేటు జీరో కావాలి

- వైద్యాధికారులను ఆదేశించిన కలెక్టర్

నవతెలంగాణ- వనపర్తి



జిల్లాలో ప్రసూతి మరణాల రేటు (మెటర్నిటీ మోర్టలిటీ రేట్) జీరో శాతంగా ఉండేందుకు లక్ష్యంగా చేసుకొని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పని చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. మహిళల్లో ప్రెగ్నెన్సీ ముందు లేదా తర్వాత హైరిస్క్ కేసులు ఏమైనా వస్తే జీజీహెచ్‌కు తప్పనిసరిగా రెఫర్ చేయాలని సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, శిశు సంక్షేమ శాఖ అధికారులతో ప్రసూతి మరణాలపై సమీక్షించారు. ఈ త్రైమాసికంలో అక్టోబర్ 7, 2023న ప్రసవానంతరం చనిపోయిన దుప్పల్లి గ్రామ నివాసి బాలింత పల్లేపాగ ప్రత్యూష పీహెచ్‌సీ మదనాపూర్, డిసెంబర్ 16న ప్రసవానంతరం చనిపోయిన బాలింత గుడిసె మనీషా భర్త జి.శ్రీను, తోమాలపల్లి, పెబ్బేరు మండలంలో కేసులపై సమీక్షించారు. మరణానికి గల కారణాలు, గైనకాలజిస్ట్, కేస్ షీట్, ఆశ, ఏఎన్ఎం, బాధితుల తరపున బంధువుల వివరణ తీసుకొని పరిశీలించారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రసూతి మరణాలు జరగటానికి వీలు లేదని, ముందుగానే ప్రసూతి ప్రణాళిక చేసుకొని మాతా శిశు ప్రాణాలు కాపాడాలని వైద్యులను ఆదేశించారు. వైద్యుల నిర్లక్ష్యంతో మరణించినట్లు తెలిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రక్త హీనత, హైరిస్క్ ఉన్న కేసులను ముందే గమనించి తగిన వైద్య చికిత్స, ప్రసూతి ప్రణాళిక ముందే చేసుకోవాలని వైద్యులను ఆదేశించారు. ప్రసవానంతరం 45 రోజుల పాటు కేంద్ర ఆరోగ్యశాఖ నిబంధనల మేరకు 3,7,14,21, 28 42వ రోజు సంబంధిత వైద్యుడు, లేదా ఏఎన్ఎం తప్పనిసరిగా ఇంటికి వెళ్లి పరీక్షించాలని ఆదేశిస్తూ నిబంధనలు చదివి వినిపించారు. హైరిస్కు కేసులు, అనిమియా కేసులకు సంబంధించి ఏఎన్ఎంలతో మెడికల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ సుఖ ప్రసవం జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టీకాలు, ఎనీమియాకు సంబంధించి ప్రతివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో సమీక్ష నిర్వహించాలన్నారు. ఆశాలు, ఏఎన్ఎంలు గృహ సందర్శన చేస్తున్నారా లేదా అనే విషయంపై మెడికల్ ఆఫీసర్లు పర్యవేక్షణ చేయాలన్నారు. మహిళలు ప్రెగ్నెన్సీ తర్వాత తీసుకోవాల్సిన గైడెన్స్ తప్పనిసరిగా పాటిస్తున్నారా లేదా ఫాలోఅప్ చేయాలని సూచించారు. స్యామ్, మ్యామ్ పిల్లలు, రక్త హీనత కలిగిన గర్భిణుల నివేదికలు అంగన్వాడీ, ఆశా వర్కర్ల నివేదికలు వేరు వేరుగా ఉంటున్నాయని, ఇద్దరి రిపోర్టు ఒకేవిధంగా ఉండేవిధంగా సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య అధికారి జయచంద్ర మోహన్, జిల్లా సంక్షేమ అధికారి రామ మహేశ్వర రెడ్డి, గైనకాలజిస్ట్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ అరుణకుమారి, ఎస్.సి.డి ప్రాజెక్ట్ ఆఫీసర్ రాంచందర్ రావు, డిప్యూటీ డి.యం.అండ్ హెచ్. ఒ. డా. శ్రీనివాసులు, ఇమ్యూనైజేశన్ అధికారిని డా. పరిమళ ఇతర వైద్య అధికారులతో పాటు అందరూ మెడికల్ ఆదిసర్లను జూమ్ యాప్ ద్వారా హాజరు అయ్యారు.

అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాల్సిందే : కలెక్టర్

జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీరు, టాయ్‌లెట్స్, ఆట వస్తువులు వంటి సౌకర్యాలు సక్రమంగా ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా సంక్షేమ శాఖ, సీడీపీఓ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించి టీచర్లు, సూపర్వైజర్లతో అధికారులు ప్రతి వారం రివ్యూ నిర్వహించాలని ఆదేశించారు. ఫిబ్రవరి 7 నుంచి 14 వరకు అన్ని గ్రామ పంచాయతీల్లో నిర్వహించనున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా అంగన్వాడీ కేంద్రాల పరిశుభ్రత, సందర్శన ఉండేవిధంగా ఒకరోజు కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. తాగునీరు, మరుగుదొడ్లు, ఎత్తు, బరువు కొలిచే పరికరాలు, ఆట వస్తువులు వంటి సౌకర్యాలు ఎక్కడ తక్కువ ఉన్నాయో తెలుసుకొని నివేదిక ఇవ్వాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. అంగన్వాడీల్లో స్యామ్, మ్యామ్ పిల్లలకు బాలామృతం అందుతోందా లేదా అని ఆరా తీశారు. పిల్లలకు ఇచ్చే గుడ్లు నాణ్యతగా ఉండాలని లేదంటే అంగన్వాడీలు వాటిని అక్కడే తిరిగి పంపించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలు లేని గుడ్లను తీసుకోరాదని, ఒకవేళ నాణ్యత లేని గుడ్లు సరఫరా చేస్తే ఏజెన్సీలకు బిల్లులు ఆపాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించి ఆరోగ్య లక్ష్మీ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని ప్రతి వారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా సంక్షేమధికారి రామ మహేశ్వర్ రెడ్డి, సీడీపీఓలు, తదితరులు పాల్గొన్నారు.

16న గ్రామీణ బంద్-కార్మికుల సమ్మె



నవతెలంగాణ-పాన్‌గల్

మండల కేంద్రంలో బుధవారం సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కేవీపీఎస్, ప్రజాసంఘాల సమావేశం జి.వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండి.జబ్బర్ హాజరై మాట్లాడారు. కేంద్ర బీజేపీ కార్పొరేటు మతతత్వ విధానా లను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై చార్జ్ షీట్ ప్రకటిస్తూ లక్షలాది కుటుంబాల ఇంటింటికి వెళ్లి ఛాంపియన్ చేయాలని. ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె -గ్రామీణ భారత్ బంద్ నిర్వహించాలని జెయింట్ ప్లాట్ ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, ఉద్యోగ సంఘాలు, అఖిలభారత ఫెడరేషన్లు, సంయుక్త కిషాన్ మోర్చా, అఖిల భారత స్థాయిలో నిర్ణయించాయి. తెలంగాణ రాష్ట్రంలో కార్మికుల సమ్మె గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని. చారిత్రాత్మకమైన రైతంగ పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరిస్తూ రైతులకు రాతపూర్వకంగా హామీలు ఇచ్చింది. ఈ కాలంలో వాటిని అమలు చేయక వ్యవసాయ రంగాని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు పూనుకున్నది. సహకార రంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నది. రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించలేదు. ఆందోళ న సందర్భంగా చనిపోయిన 750 రైతు కుటుంబాలకు పరిహారం ఇవ్వలేదు. ఉపాధి చట్టం పేరుతో రైతు నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైళ్లలలో పెడుతున్నది. వామపక్షాల ఒత్తిడి వల్ల వచ్చిన ఉపాధి హామీ పథకాన్ని నీరుగా ర్చేందుకు పూనుకుంటున్నది. బడ్జెట్లో క్రమంగా నిధులు తగ్గిస్తూ వస్తున్నది. కనీస మద్దతు ధరల కంటే తక్కువకు అమ్మడం వల్ల ఏటా రైతులు నాలుగు లక్షల కోట్లు నష్టపోతున్నారు. రైతులు పెట్టిన పెట్టుబడిదాకా అప్పులు తీరక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఏటా 10వేల మందికి పైగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వీటిని నిర్వహణకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. దేశవ్యాప్తంగా కౌలు రైతుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ వారి రక్షణకు కేంద్రం బీజేపీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఫలితంగా దేశంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యలో సగానికి పైగా కౌలు రైతులవే ఉంటున్నవి. ఏటా దేశంలో 9 కోట్ల ఎకరాల్లోని పంటలు ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు విత్తన చట్టాలు చేయటానికి నిరాకరిస్తున్నాయి. స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టువాడికి 50శాతం కలిపి మద్దతు ధర గ్యారెంటీ చేసి చట్టం చేయాలి. పేద మధ్యతరగతి రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయాలి. 60ఏళ్ల పైబడిన అందరికీ పెన్షన్స్ ఇవ్వాలి. నాలుగు లేబర్ కోడ్లన్ రద్దు చేయాలి. విద్యుత్ సవరణ బిల్లు 2022 ఉపసహరించాలి. కనీస వేతనం రూ.26వేలు, పెన్షన్స్ రూ.10వేలు అందరికీ చెల్లించాలి. అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలి. ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించి పని రోజులను 200 పెంచాలి. రోజుకు 800 కనీస వేతనం ఇవ్వాలి. రైల్వే, రక్షణ, విద్యుత్ సహా ప్రభుత్వ రంగ సంస్థలను. పబ్లిక్ సర్వీస్‌లను ప్రైవేటీకరణ చేయరాదు. ధరల పెరుగు దలను అరికట్టాలి. ఆహార వస్తువులు. నిత్యవసరంలో పై జీఎస్టీని ఉపసంహరిం చాలి. పెట్రోల్, డీజిల్, కిరోసిన్, వంటగ్యాస్‌లపై కేంద్రం ఎక్సైంజ్ సుంకం తగ్గించాలి. ప్రజా పంపిణీ వ్యవస్థను పీడీఎస్ విస్తరించాలి. 14రకాల నిత్యవసర వస్తువులను అందించాలి. ఆహార భద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి. దళితులు, గిరిజనులు, మైనార్టీలు, మహిళలపై దాడులు అరికట్టాలి. సామాజిక న్యాయాన్ని అమలు చేయాలి. తదితర డిమాండ్లతో ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను విజయవంతం చేయాలని పానగల్లు మండలంలోని ప్రజలు కార్మికులు విద్యార్థులు నిరుద్యోగులు మేధావులు అందరు కూడా 16న జరిగే సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం సమ్మె పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాకార కార్యదర్శి సూర్యవంశం రాము, వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేణు, వేసే కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం.వెంకటయ్య, సీఐటీయూ జిల్లా నాయకులు జి.వెంకటయ్య, రైతు సంఘం మండల అధ్యక్షులు జంబులయ్య, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు ఆంజనేయులు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు గంధం భగత్, కేవీపీఎస్ నాయకులు మల్లేష్, కృష్ణయ్య పాల్గొన్నారు.

వనపర్తి : ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి, తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కడుకుంట్ల బేవరేజెస్ గోదాంలో హమాలీలు గోదాం డిపో మేనేజర్ ఇన్చార్జి సుబ్బారావుకు ఫిబ్రవరి 16 సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ బేవరేజెస్ హమాలి వర్కర్స్ యూనియన్ కడుకుంట్ల డిపో అధ్యక్షులు ప్రభాకర్, కార్యదర్శి రాజు, రమంజన్ గౌడ్, నాయకులు రామకృష్ణ పాల్గొన్నారు.

పెబ్బేరు : మండలం తెలంగాణ పబ్లిక్, ప్రవేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ఈనెల 16న దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ పెబ్బేరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఇంద్రమ్మకి సమ్మె నోటీసు లను సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఉషన్న, డ్రైవర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఆర్యన్ రమేష్‌తో కలిసి సమ్మె నోటీసు ఇచ్చారు. కార్యక్ర మంలో బాలాజీ, తుఫాన్ యూనియన్ సీఐటీయూ అనుబం ధ నాయకులు, వెంకటస్వామి గౌడ్, సూరి గౌడ్, మన్యం, భీముడు, పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొని బీడీ పరిశ్రమ రక్షణకై ఉద్దేమిద్దాం ఫిబ్రవరి 16న జరిగే సార్వత్రిక సమ్మెల్లో బీడీ కార్మిక వర్గం అగ్ర భాగాన నిలిచి తమ సమస్యల పరిష్కారం కోసం, బీడీ పరిశ్రమ రక్షణ కోసం ఉద్యమించాలని వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) ఆధ్వర్యంలో బీడీ జనరల్ బాడీలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎ.సామెల్, పి.అరుణ్ కుమార్, బుధవారం పిలుపునిచ్చారు. ఈ సమ్మెలో అన్ని కార్మిక వర్గాలతో పాటు బీడీ కార్మికులు మమేకమై జిల్లా వ్యాప్తంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దేవరాజు, మాణిక్యమ్మ, నాయకులు వెంకటన్న, సువర్ణ, బేబీ, లక్ష్మి, ప్రసన్న, సవరమ్మ, కృష్ణయ్య పాల్గొన్నారు.





అమరచింత మున్సిపాలిటీలో గుర్తించిన ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం చేద్దామని సీపీఐ జిల్లా కార్యదర్శి కె.విజయ రాములు పిలుపునిచ్చారు. సీపీఐ అమరచింత మున్సిపాలిటీ స్థాయి సమావేశం బుధవారం అంబేద్కర్ భవన్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అమరచింత మండల కార్యదర్శి అబ్రహం, పట్టణ కార్యదర్శి భాస్కర్, సిపిఐ అమరచింత పట్టణ కమిటీ సభ్యులు శ్యాంసుందర్ కుమార్ గీతమ్మ రవీందర్ ఇజ్రాయిల్ సౌలు కథలప్ప, నిసార్ తదితరులు పాల్గొన్నారు.



దేశవ్యాప్త బంద్‌పై ప్రచారం

ఆత్మకూరు : ఫిబ్రవరి 16న దేశవ్యాప్త గ్రామీణ బంద్‌ను, ఫిబ్రవరి 10న అమరచింతలో జరిగే వాహన ర్యాలీని జయప్రదం చేయాలని ఏఐకేఎస్, ఏఐడబ్ల్యూయూ అమరచింత మండలంలోని ధర్మాపూర్ గ్రామంలో ఫిబ్రవరి 16న కార్మిక కర్షక అసంఘటిత కార్మికుల గ్రామీణ సమ్మెను జయప్రదం చేయాలని ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి బి.వెంకటేష్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.అజయ్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చుటకు పునుకున్నదని దేశవ్యాప్తంగా రైతులు ఢిల్లీలో ఏడాది కాలంగా ఆందోళనలు చేస్తే దిగివచ్చి కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా హామీలు ఇచ్చి. ఇప్పటి వరకు అమలు చేయడం లేదన్నారు. మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో 750మంది రైతులు చనిపోయిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న గ్రామీణ కూలీలకు రోజుకు రూ.600 కూలీ చెల్లించాలన్నారు. కొలతల పద్ధతిని రద్దు చేయాలని, పనిచేసిన కార్మికులకు రెగ్యులర్‌గా కూలి డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మన్యం, శివ, వెంకటేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణంపై అవగాహన

నవతెలంగాణ-వనపర్తి రూరల్

కేంద్ర పర్యావరణ అడవులు, వాతావరణ మార్పుల శాఖ భారత ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర జాతీయ హరితదళం టీఎస్ ఎన్జీసీ జిల్లా పాఠశాల విద్యాశాఖ సమన్వయంతో జడ్‌పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో బుధవారం ఒకరోజు జిల్లాస్థాయి వర్క్‌షాప్ జరిగిందని జిల్లా ఎన్జీసీ కో-ఆర్డినేటర్ ఐ.సుదర్శన్ రావు తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్య సందేశకునిగా మేజర్ శివ కిరణ్ హాజరై సుస్థిర జీవన విధానాలు అనే అంశంపై విస్తృతమైన అంశాలను విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమానికి పర్యవేక్షకులుగా రాష్ట్ర ఎన్జిసి ప్రాజెక్టు ఆఫీసర్ విచ్చేసి పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర అనే అంశంపై మాట్లాడారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి గోవింద రాజులు మాట్లాడుతూ పర్యావరణ ప్రాముఖ్యతను తెలియజేస్తూ నిత్య జీవితంలో ప్లాస్టిక్ను ఎక్కువగా వాడడం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ అవి మన పరిసరాల్లోకి ప్రవేశించడం వల్ల గాలి, నీరు, నేల కలుషితం అవుతూ వాటి అవశేషాలు ఆహారపు గొలుసు ద్వారా జీవుల శరీరాల్లోకి ప్రవేశించి వాటి ద్వారా మానవుల శరీరాల్లోకి ప్రవేశించి హానికరమైన వ్యాధులు క్యాన్సర్ కలుగుతున్నాయని, ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా పర్యావరణ రహిత చేతి సంచులను ఉపయోగించాలని విద్యార్థులకు చేతి సంచులను అందజేశారు. మేజర్ శివకిరణ్ అనేక పర్యావరణ అంశాలను ప్రాక్టికల్‌గా, ప్రయోగాత్మకంగా బోధించారు. మొక్కలు ఆక్సిజన్‌ను ఎలా విడుదల చేస్తాయో ప్రయోగాత్మకంగా వివరించారు. పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను చెబుతూ తడి చెత్త, పొడి చెత్తను ఎలా వేరు చేయాలో తెలిపారు. ప్లాస్టిక్ నేలలోకి ఎలా విచ్ఛినం కాకుండా అది పరిసరాలను ఎలా కలుషితం చేస్తుందో వివరించారు. కార్యక్రమంలో భాగంగా ప్రముఖ మెజీషియన్ పూర్ణచందర్ చేసిన మ్యాజిక్ విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకొన్నది. ఆయన తన మ్యాజిక్ తో పర్యావరణ ప్రాముఖ్యతను, మొక్కల యొక్క ప్రాముఖ్యతను, చేతి సంచి ప్రాముఖ్యతను, వ్యర్థ పదార్థాల నుండి ఉపయోగకర మైన వస్తువులు ఎలా తయారు చేయాలో వివరించారు. ఆయన మ్యాజిక్ విద్యార్థులకు ఎంతో ఆహ్లాదకరంగా, మానసిక ఆనందానికి తోడ్పడినదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్జిసి ప్రాజెక్టు ఆఫీసర్ రాజశేఖర్, డిసిఇబి సెక్రెటరీ చంద్రశేఖర్, సిఎంఓ యుగంధర్, స్థానిక పాఠశాల జీహెచ్ఎం ఉమాదేవి, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
గురువారం | ఫిబ్రవరి 08, 2024 | www.navatelangana.com

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-తెలకపల్లి

మండల పరిధిలోని చిన్న ముద్దునూరు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయులుగా అఖిల్, విద్యార్థి ఉపాధ్యాయులుగా 24 మంది విద్యార్థులు వ్యవహరించారు. అనంతరం ఏర్పాటు చేసిన అభినందన సభలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అనేది చాలా గౌరవ ప్రదమైనదని, విద్యార్థులకు బోధించాలంటే చాలా ఓపిక అవసరమన్నారు. అనంతరం ఉత్తమంగా బోధించిన విద్యార్థి ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు శకుంతల, రాజశ్రీ, మల్లయ్య, సాజిద్, రాజవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో పరిశుభ్రతపై స్పెషల్ డ్రైవ్

ఉప్పునుంతల : మండల కేంద్రంలో నూతనంగా గ్రామాలలో స్పెషల్ అధికారులను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆదేశించింది. స్పెషల్ అధికారి బుధవారం బాధ్యతలు చేపడుతూ మండల కేంద్రం, జప్తిసదగోడు గ్రామాలలో ఎంపీడీవో బాధ్య తలు స్వీకరించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వారం రోజులుగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నూతనంగా నియమించబడ్డ స్పెషల్ అధికారికి ఎంపీడీఓ లక్ష్మణ్‌రావును గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఎంపీడీఓతో పాటు జడ్పీటీసీ అనంత ప్రతాపరెడ్డి, మండల ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహా రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, యూత్ అధ్యక్షులు, పంచాయతీ సెక్రెటరీ, మల్టీపర్పస్ వర్కర్స్‌తో పాటు చీపురు పట్టి రోడ్లు పరిశుభ్రతే లక్ష్యంగా వీధి, వాడలో పరిశుభ్రత వైపు అడుగులు వేస్తూ శానిటైజర్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

బాల్కసుమన్ దిష్టిబొమ్మ దహనం

తిమ్మాజిపేట : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బల్క సుమన్ సోమవారం చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర బల్క సుమన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తిపై ఇటువంటి మాటలు మాట్లాడడం సరికాదన్నారు. దళితుల పట్ల మాకు అపారమైన గౌరవం ఉందని దళిత మూసుగులో నీవు ముఖ్యమంత్రిని అగౌరపరస్తానంటే సహించేది లేదన్నారు. ఇంకొకసారి ముఖ్యమంత్రిపైన, కాంగ్రెస్ ప్రభుత్వంపైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే దళిత సమాజమే నిన్ను నడిరోడ్డు మీద బట్టలు విప్పి స్తది గుర్తుపెట్టుకో ఖబడ్దార్ అని హెచ్చరించారు. కార్యక్రమంలో దానం బాలరాజు, సురేందర్ రెడ్డి, లింగం దామోదర్ రెడ్డి, మల్లయ్య గౌడ్, ఉస్మాన్ హర్షవర్ధన్ రెడ్డి, చెవ్వ మాధవులు, వరుణ్ కుమార్, అశోక్ రెడ్డి, నాగసాయిలు, గిరిజా శంకర్, భాస్కర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరం

వంగూరు : పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు సౌకర్యార్థం ఉండాలని శ్రీశైలంలో పద్మశాలి సత్రం దగ్గర ఉచిత వైద్య శిబిరాన్ని వంగూరు మండలానికి చెందిన డాక్టర్ సిలువేరు శ్రీనివాసులు తల్లిదండ్రుల మల్లమ్మ, మల్లప్పల జ్ఞాపకార్థంతో పేదలకు ఉచితంగా వైద్యంతో పాటు మందుల పంపిణీ చేశారు. గత 13ఏండ్ల నుండి మహాశివరాత్రికి, మధ్యలో రెండుసార్లు ఈ విధంగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తన స్నేహితుడైన ఏలే యాదగిరి తన తల్లిదండ్రుల రామలక్ష్మమ్మ, వీరయ్య జ్ఞాపకారంగా ఉచితంగా బట్టల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జీడిపల్లి దర్గాలో ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు

కల్వకుర్తి : మండలంలోని జీడిపల్లి దర్గా ఉర్సు జాతర సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బుధవారం దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక నాయకులతో కలిసి దర్గాను దర్శించుకున్న అనంతరం దర్గాపై దట్టీలు కప్పి ప్రార్థనలు నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా జీడిపల్లి దర్గా ఉత్సవాలు ప్రతి ఏడాది ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. కల్వకుర్తి మండలంతో పాటు ఇతర గ్రామాల ప్రజలు ఉత్సవాలలో పాల్గొంటారని తెలిపారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్, మాజీ జడ్పీటీసీ అశోక్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్‌కుమార్ రెడ్డి, సంజీవ్ యాదవ్, జమ్ముల శ్రీకాంత్, మాజీ సర్పంచ్ రాములు, పడకంటి వెంకటేష్ ఉన్నారు.

గ్రామ అభివృదే లక్ష్యంగా పనిచేయాలి

ఉప్పునుంతల : మండలం వెల్టూర్ గ్రామంలో బుధవారం స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ నరేందర్ విస్తృతంగా పర్యటించి పలు కాలనీలు, వార్డులు తిరుగుతూ సమస్యలను గుర్తించి గ్రామాన్ని పరిశుభ్రత, పచ్చదనంతో ఉంచడం కోసం ప్రణాళిక రూపొందించుకొని గ్రామంలో ప్రతి డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, గ్రామస్తులు భాగస్వాములై సమన్వయంతో గ్రామాన్ని పరిశుభ్రతగా చేసుకుందామన్నారు. గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం నేటి నుండి తీసుకున్న ప్రత్యేక పరిశుభ్రత, పచ్చదనం కార్యక్రమంపై పలు కాలనీలు తిరుగుతూ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో మురికి కాల్వలు పరిశీలిస్తూ రోడ్లపై ఉన్న చెత్త చెదారం, మురుగు నీరు పలు సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరిండానికి నోట్ చేసుకున్నారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, ఆరోగ్య కేంద్రం పలు కార్యాలయాలను సందర్శించి అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 15 వరకు జరిగే ప్రత్యేక కార్యక్రమంలో గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామంలో రాబోయే వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని త్రాగునీటి ఎద్దడి లేకుండా అలాగే ఎప్పటికప్పుడు శానిటేషన్ చేస్తూ గ్రామాన్ని పరిశుభ్రతతో ఉంచాలని గ్రామ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ ఉమాశంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ దేవేందర్, పలు శాఖల అధికారులు నవ్య, రాధ, వేదవతి, బాలమని, రజిత, రవి శేఖర్, గుద్దటి బాలరాజు, ఉప్పరి బాలరాజు, సైదులు, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

బల్మూరు : గ్రామాలలో నెలకొన్న సమస్యలను గుర్తించేందుకు నేటి నుండి 14 వరకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రత్యేక అధికారులు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, గ్రామ ప్రజలతో గ్రామాలలో తిరిగి అత్యవసర సమస్యలను గుర్తించి నివేదికలు తయారు చేయనట్లు ప్రత్యేక అధికారులు తెలిపారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ప్రత్యేక అధికారులు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించి అనంతరం గ్రామాలలో వీధులు అన్ని తిరిగి సమస్యలను గుర్తించామన్నారు. కార్యక్రమంలో మండల కేంద్రంలో ప్రత్యేక అధికారి ఎంపీడీవో దేవన్నతో పాటు కార్యదర్శి చందర్, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, కాంగ్రెస్ నాయకులు ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

8న రక్తదాన శిబిరం

నవతెలంగాణ-కందనూలు

'ఎనజిక్' కంపెనీ స్థాపించి 50ఏండ్లు పూర్తయిన సందర్భం గా "హెల్తీ లైఫ్ మై బర్త్ రైట్" (ఆరోగ్యవంతమైన జీవితం నా జన్మ హక్కు), "నేను సైతం సమాజం కోసం" సంస్థల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాల యం సమీపంలో ఉన్న "ఎనజిక్ కంపెనీ ఇండిపెండెంట్ డిస్ట్రిబ్యూటర్ కార్యాల యం" వద్ద ఈనె 8న తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు ఇండిపెండెంట్ డిస్ట్రిబ్యూటర్ మహమ్మద్ ఫక్రుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ళ రాజేష్ రెడ్డి, కలెక్టర్ ఉదయ్ కుమార్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, నేను సైతం సమాజం కోసం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, మోటివేషనల్ స్పీకర్ బ్రదర్ షఫీ, ఎనజిక్ సంస్థ గ్లోబల్ లీడర్ ప్రకాష్ శాస్త్రి హాజరవుతారని తెలిపారు. రక్తదానం చేసేందుకు ఆసక్తిగల వారు ముందుకు రావాలని, తలసేమియా వ్యాధిగ్రస్తులకు చేయూత అందించాలన్నారు. వారిని ఆదుకునేందుకు ఈ బృహత్ కార్యంలో పాలుపంచుకోవాలని యువతకు పిలుపునిచ్చారు.

ఇళ్ల స్థలాలు చూపించి.. సహకరించాలి

కోడేరు : మండల పరిధిలోని ఎత్తం గ్రామంలో ఇళ్ల స్థలాల లబ్ధిదారులకు స్థలాలు చూపించి సహకరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ ఇళ్ల స్థలాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ సైదులుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత సంవత్సరం గ్రామసభ ద్వారా ఆమోదింపజేసి మోకాపైకి వచ్చి 201 మందికి ఇళ్ల స్థలాలు చూపించాలని నిర్ణయించారు. అయినప్పటికీ లబ్ధిదారులకు సరైన విధంగా ఇండ్ల స్థలాలు చూపించకుండా లబ్ధిదారులపైనే అక్రమ కేసులు పెట్టారని వారు పేర్కొన్నారు. ఈ సంవత్సరమైనా అధికారులు స్పందించి మోకాపై వచ్చి ఇళ్ల స్థలాల లబ్ధిదారులకు స్థలాలు చూపించి ఆర్థికంగా సహకరించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎత్తం ఇళ్లస్థలాల పోరాట కమిటీ సభ్యులు రామచంద్రయ్య, శీను, సీతారాములు, శివ, పర్వతాలు, వి.రవి, డీ.శివయ్య, పి .రవి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-అచ్చంపేట

అమ్రాబాద్ మండలం వటువర్లపల్లి గ్రామానికి చెందిన రంగ నిర్మల ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అనారోగ్యంతో చనిపోయిం ది. కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకొనీ పద్మశాలీయుల సహకారంతో రూ.25వేల అందజేశారు. కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కోట కిషోర్, చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి దాసుపత్రి శకుంతల, రంగినేని రవీందర్, కర్నాటి సుధాకర్, కుటుంబ సభ్యులు రంగ రాములు, శివ, కర్నాటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ డైరీ ఆవిష్కరణ



కందనూలు : జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ వైభవ్ చేతుల మీదుగా బుధవారం కేవీపీఎస్ డైరీ ఆదిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో కుల వివక్షకు వ్యతిరేకంగా తమ జీవితాంతం పోరాడిన మహనీయులు సామాజిక తత్వవేత్తలు మనందరికీ మార్గదర్శకులన్నారు. ఆ మహనీయుల స్ఫూర్తితో కేవీపీఎస్ ముందుకు సాగుతూ సామాజిక ఉద్యమాలు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరుశరాములు మాట్లాడుతూ మహనీయుల స్ఫూర్తితో కేవీపీఎస్ నిర్వహిస్తున్న సామాజిక ఉద్యమాలు ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని, ప్రతిఘటన శక్తిని పెంపొందిస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్, సబ్‌ప్లాన్ చట్టం కోసం కేవీపీఎస్ పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం ద్వారా రావలసిన నిధులు పక్కదారి పడుతున్నాయన్నారు. నేటికీ కొనసాగుతున్న కులవివక్ష, అంటరానితనం, సామాజిక అణిచివేతలకు వ్యతిరేకంగా కేవీపీఎస్ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న, పుల్జాల అశోక్, హనుమ గళ్ళ సత్యనారాయణ, నందిపేట భాస్కర్, మిట్ట సదువుడు వెంకటయ్య, బక్క కృష్ణ, బంగారయ్య, నాయకులు పాల్గొన్నారు.


12న నులిపురుగుల నిర్మూలన దినోత్సవం



నవ తెలంగాణ-కందనూలు

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్స వాన్ని వైద్య ఆరోగ్య, విద్యా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, సంక్షేమ శాఖ అధికారులతో జాతీయ నులిపురుగుల, పల్స్ పోలియోపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 12న నిర్వహించనున్న జాతీయ నులిపురుగల నిర్మూలన దినోత్సవం ఘనంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో 1 నుంచి 19ఏండ్ల లోపు గల 2,08,115 మంది విద్యార్థులకు అల్బేండోజల్ 400ఎంజి మాత్రలను నులిపురుగుల నివారణ కోసం సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అంగన్‌వాడి కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు మాత్రలు అందించాలన్నారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా మార్చి 3 నుండి 5 వరకు పల్స్ పోలియో ఉంటుందని, జిల్లాలో 0-5 ఏండ్లు ఉన్న 88వేల మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయాలన్నారు. సమావేశంలో జిల్లా ఇంచార్జ్ వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవినాయక్, ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారులు డాక్టర్ వెంకటదాస్, డాక్టర్ తారాసింగ్, భీమా నాయక్, డీపీఓ కృష్ణ, బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీధర్ జి, ప్రైవేటు పాఠశాలల కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, వివిధ లైన్ డిపార్ట్మెంట్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండలంలోని పాలెం గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాలెం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఈనెల 12న నిర్వహించే ఆల్బండ జోల్ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెల్త్ అసిస్టెంట్ కే.గోవర్ధన్ మాట్లాడుతూ నులిపురుగులు వ్యాపించే విధానం, నులిపురుగులు ఉన్న వారిలో కల్పించే లక్షణాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. దీని నివారణకు వైద్య ఆరోగ్య శాఖ తరపున అల్బండం జోనల్ టాబ్లెట్ ఈనెల 12న పంపిణీ చేస్తామన్నారు. ఆ రోజు నా హాజరుకాని పిల్ల లకు 19న ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విశ్వకర్మయోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి : కలెక్టర్

చేతివృత్తులు, కులవృత్తుల వారికి ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంప్రదాయ వృత్తులకు చెందిన కులవృత్తులు, కళాకారులు, హస్తకళాకారులు, విశ్వకర్మ, దోబీ, నాయిని బ్రాహ్మణ, కుమ్మరి, శిల్పులు, స్వర్ణకారులు, వడ్డెర, మేర, మేదరి, ఉప్పరి, మొచి మొదలకు చేతివృత్తుల వారు, కళాకారులకు పరికరాల కోసం సహకారన్ని అందింస్తామన్నారు. జిల్లాలో ఈ వృత్తులపై జీవిస్తున్న వారికి పీఎం విశ్వకర్మ యోజన పథకం ద్వారా అర్హులైన వారికి సర్టిఫికెట్, ఐడీ కార్డుతో పాటు పారిశ్రామిక పనిముట్ల(ట్రైనింగ్ టూల్ కిట్) కొనుగోలు కొరకు రూ.15వేల ఆర్థిక సహాయాన్ని అందిస్తారని తెలిపారు. 5శాతం వడ్డీకే రూ.3లక్షల ఎంటర్ ప్రైజెస్, డెవలప్ మెంట్ లోన్‌ను రెండు విడతలుగా అందజేస్తామన్నారు. డిజిటల్ లావాదేవీలపై ప్రతినెల 100 ట్రాన్షక్షన్‌కు ఒక రూపాయి చొప్పున ఇన్‌సెంటివ్ లభిస్తుందన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఏర్పాటు కాను న్న కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా ఆధార్, రేషన్ కార్డు, పాన్ కార్డు, మొబైల్ నెంబర్, బ్యాంకు వివరాలను సమర్పించి దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. దీనికి 18 ఏండ్లు నిండిన యువతి యువకులు అర్హులని పేర్కొన్నారు. పీఎం విశ్వకర్మ యోజన పథకానికి సంబంధించి జిల్లా కేంద్రంలో ఈనెల 19న వివిధ కులాల చేతి కుల వృత్తుదారులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఎంఎస్ఎంఈ శ్రీనివాసరావు, జీఎం ఇండస్ట్రీస్ రవికిరణ్, జడ్పీ సీఓ ఉష, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీధర్ జి, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే, కామన్ సర్వీస్ సెంటర్ మేనేజర్ శివ, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

వరుస చోరీలు..

- ఆందోళనలో మండల ప్రజలు..
- పోలీసులకు సవాల్..
- కొట్రలో మరోసారి దొంగల హల్ చల్..

నవతెలంగాణ-వెల్దండ

మండలంలో వరుస చోరీలతో మండల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ప్రధానంగా మండల పరిధిలోని కోట్ర గ్రామంలో జరుగుతున్న వరుస చోరీలతో గ్రామస్తులు అయోమయానికి గురవుతున్నారు. మంగళవారం అర్ధరాత్రి గ్రామానికి చెందిన పుణ్యమూర్తి బాలస్వామి ఇంటి వద్ద దొడ్డిలోని గొర్రెల మంద నుండి 11 గొర్రెలు అపహరణకు గురికావడంతో గ్రామ ప్రజలు మరోసారి దొంగల హల్ చల్‌తో ఉలిక్కిపడ్డారు. అలాగే అంతకు ముందు గ్రామానికి చెందిన పొనుగోటి జనార్ధన్ రావు ఇంటి ఆవరణలోకి చొరబడిన గుర్తు తెలియని దుండగులు రాత్రి సమయంలో తలుపులు తెరవాలన్నట్లుగా తలుపులు బాదడంతో కుటుంబ సభ్యులు భయభ్రాంతులకు గురైన సంఘటనలు జరిగాయి. గత నెలలో కేవలం కొట్రలో ఏకకాలంలో 17 ఇండ్లలో అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించి భారీగా నగదు, బంగారం భారీ ఎత్తున దోచుకెళ్లారు. అలాగే మండలంలోని తిమినోనిపల్లిలో 7ఇండ్లలో ఏకకాలంలో చోరీ చేశారు. తర్వాత నారాయణపూర్, పలుగు తండా 6 ఇండ్లలో, చెరుకూరు, కుప్పగండ్ల గ్రామాల్లో సైతం గత రెండు మూడు నెలలుగా వరుస చోరీలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. మండలంలో ఇటీవల జరిగిన చోరీలను చూస్తే పోలీసులకు సవాల్ విసిరినట్టుగా దొంగల వ్యవహార శైలి ఉందని మండల ప్రజలు గుసగుసలాడుతున్నారు. గతంలో వెల్దండ మండలంలో సీఐ సోమనరసయ్య, ఎస్ఐ శ్రీను ఇటీవల బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్లడంతో మండలంలో నూతన సీఐగా విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్ఐగా రవి బాధ్యతలు చేపట్టారు. మండలంలో చోరీల పరంపర కొనసాగుతూ ఉండడంతో మండలానికి కొత్తగా వచ్చిన సీఐ, ఎస్ఐలు చోరీలకు పాల్పడుతున్న దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు.



ఫైల్ ఫోటో..

చలాన్‌ల చెల్లింపునకు గడువు పొడిగింపు : ఎస్పీ

నవతెలంగాణ-కందనూలు

జిల్లాలో ఈ-చాలన్ పెండింగ్ ఉన్న వాహనదారులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ రాయితీ ప్రకటించిందని ఈ నెల 15 వరకు ట్రాఫిక్ చలాన్‌లకు రాయితీ వర్తిస్తుందని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ బుధవారం తెలిపారు. ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని, ఈ-చాలన్ డబ్బులు పెండింగ్ ఉన్న వాహనదారులు ఆన్‌లైన్ ద్వారానే పెండింగ్ చలాన్ డబ్బులు చెల్లించాలన్నారు. ఈ-చాలన్ సిస్టమ్ ద్వారా అన్ని పెండింగ్ చలన్‌లు చెల్లించాలి. ఆన్‌లైన్ అనగా ఫోన్ పే, పేటీఎం, గూగుల్ పే వంటి సేవలు లేదా మీ సేవ, ఈ సేవలో చెల్లించవచ్చున్నారు. ద్విచక్ర వాహ నాలకు 80శాతం, ఆర్టీసీ బస్సులు ఆటోలకు, తోపుడు బండ్లపై 90శాతం, నాలు గు చక్రాల వాహనాలకు, లారీలకు, భారీ వాహనాలకు 60శాతం రాయితీ చెల్లిం పులు ఆన్‌లైన్ ద్వారా చేసుకోవాలన్నారు. https://echallan.tspolice.gov.in/p ublicview తెలంగాణ ఈ-చాలన్ వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు న్నారు. వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్‌లను చెల్లించకపోతే స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పెండింగ్ చలాన్ ఉన్న వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

కల్వకుర్తి టౌన్ : వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లు చెల్లించేందుకు ప్రభుత్వం మరో అవకాశం ఇచ్చిందని ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. ఫిబ్రవరి 15 నాటికి పెండింగ్ చలాన్లు చెల్లించాలని ఆయన బుధవారం తెలిపారు. మండలంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. నెంబర్ ప్లేట్లు సక్రమంగా లేని వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే భారీ జరిమానా విధిస్తామని హెచ్చరించారు. తల్లిదండ్రులు చిన్న పిల్లలకు తమ వాహనాలు ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వకూడదని కోరారు. మైనర్లు ఎవరైనా రోడ్లపై వాహనాలు నడుపుతూ కనిపిస్తే వారి తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

'నవోదయ ప్రవేశ పరీక్ష సజావుగా నిర్వహించాలి'

బిజినేపల్లి : వట్టెం జవహర్ నవోదయ విద్యాలయలో 9, 11తరగతుల్లో ప్రవేశానికి శనివారం నిర్వహించబోయే ఎంపిక పరీక్ష సెంటర్ సూపరింటెండెంట్, కేంద్ర పరిశీలకుల శిక్షణ బుధవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ పి.భాస్కర్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ప్రవేశ పరీక్ష ఇన్‌చార్జి వి.భాస్కరాచారి మాట్లాడుతూ 9,11 తరగతుల్లో ఖాళీ సీట్ల కొరకు సీబీఎస్ఇ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా నుండి హాజరయ్యే విద్యార్థులకు నిర్వహించే ఈ పరీక్షను నాగర్‌కర్నూల్, బిజినేపల్లి, నవోదయ పాఠశాలలలో మొత్తం 13 సెంటర్లలో నిర్వహిస్తున్నామన్నారు. ప్రిన్సిపాల్ పి.భాస్కర్‌కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 3745 మంది విద్యార్థులు హాజరయ్యే ఈ పరీక్ష నిర్వహణలో భాగమయ్యే అధికారులంతా అత్యంత జాగ్రత్త వహిస్తూ అప్రమత్తంగా ఉండి, పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. పవర్ పాయింట్ సమర్పణ ద్వారా పరీక్ష నిర్వహణ దశలను, జాగ్రత్తలను క్లుప్తంగా వివరించారు. ఇది వరకే దరఖాస్తు చేసుకున్నారు. ఆన్‌లైన్‌లో హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ జి.జానకిరాములు మాట్లాడుతూ పరీక్ష నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు అవకాశమివ్వకూడదన్నారు. అనంతరం వివిధ కేంద్రాల నాన్ కాన్ఫిడేన్సియల్ మెటీరియల్‌ను అందించారు.

నిస్వార్థంతో పనిచేసే వాడే ప్రజా సేవకుడు : ఎంపీపీ



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

పదవులు అనేవి వస్తుంటాయి పోతుంటాయి నిస్వార్థంతో గ్రామాల అభివృద్ధి, ప్రజాసేవ చేసిన వారు చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలుస్తాడని ప్రజల సేవలలో మీ భాగస్వామి ఎంతో అవసరమని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. జనవరి 31న పదవి విరమణ చేసిన దేవుని తిరుమలాపూర్ గ్రామ సర్పంచి వి.సత్యం, ఉప సర్పంచ్ శ్రీనివాసులు, వార్డు సభ్యులు, కో-ఆప్షన్ నెంబర్లను మంగళవారం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవులు లేవని దిగులుపడక రాబోయే కాలంలో గ్రామానికి మీ సేవలు మీ అనుభవం ఎంతో అవసరమని అందుకోసం ప్రతి ఒక్కరూ ముందుండి కృషి చేయాలన్నారు. గతంలో మంత్రి జూపల్లి కృష్ణారావు దేవాలయంలో కళ్యాణ మండపం కోసం, పలు రోడ్ల నిర్మాణం కోసం 33 కోట్ల తన నిధులను మంజూరు చేస్తే వాటిని ఉపయోగించకుండా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న సామెతగా మిగిలిందన్నారు. అనంతరం ఎంపీపీ సూర్య ప్రతాప్‌కి గ్రామ సర్పంచ్ వి.సత్యం, ఉప సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రవికుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, పుట్ట ఆంజనేయులు, గ్రామ వార్డ్ నెంబర్లు విష్ణు, బాలస్వామి, వివిధ గ్రామాల ఉప సర్పంచులు మేకల మల్లేష్, ఆదిరాల ఉప సర్పంచ్ మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు చింతకుంట శ్రీనివాస్ యాదవ్, కొత్త రవీందర్ రెడ్డి, పోల మల్లారెడ్డి, యువకులు మారోజు నరేందర్‌చారి, మొట్టే కురుమయ్య, కొల్లే ఈశ్వర్, ఇమామ్ గౌడ్, ముచ్చపోతు శంకర్ పాల్గొన్నారు.

జయ జయహే గీతాలాపన..

నవతెలంగాణ-బల్మూరు

మండల పరిధిలోని కొండనాగుల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర గేయం జయ జయహే తెలంగాణ జననీ జనచేతనం.. గీతాన్ని మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో సామూహికంగా ఆలపించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా కేబినెట్‌లో ఆమోదించారని, పాట రచయిత అందెశ్రీని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో నంది అవార్డుగా ఉన్న అవార్డును ప్రజా యుద్ధనౌక పెద్దలు గద్దర్ పేరు మీద గద్దర్ అవార్డు అని ప్రకటించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం అచ్చంపేట పరిధిలోని బల్మూర్ మండలం కొండనాగుల గ్రామంలో అచ్చంపేట ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో సామూహిక గీతాలాపన చేశారన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో అమరులైన అమరవీరులను గుర్తుచేసుకొని తెలంగాణ అమర వీరులకు జోహార్లు అర్పించారు.

ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మైలారం సర్పంచ్ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి రమేష్, కిరణ్ కుమార్ రెడ్డి, డిగ్రీ, ఇంటర్ కళాశాల, జడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు అంగన్వాడి సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామస్తులు శంకర్ గౌడ్, ఇనాయత్ అలీ, గుయ్య వెంకటేష్, కోరి శ్రీను, సుభాష్ పాల్గొన్నారు.

అన్నదాన సత్రం నిర్మాణానికి విరాళం

కల్వకుర్తి : మండల పరిధిలోని రఘుపతిపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రామ గిరి దేవాలయం వద్ద అన్నదాన సత్రం నిర్మాణానికి తాండ్ర గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు కాయతి ఆశాదీప్ రెడ్డి రూ.3లక్షల విరాళం ప్రకటిం చారు. 15 రోజుల క్రితం దేవాలయం సందర్శించి దేవాలయం నిర్వాహకుల కోరిక మేరకు సత్రం నిర్మాణానికి రూ.3లక్షలు విరాళం ఇస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం వెంటనే విరాళం అందించి సత్రం నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సత్రం నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయం నిర్వాహకుల కోరిక మేరకు మా తండ్రి పేరు అన్నదాన సత్రం నిర్మించేందుకు వచ్చినట్లు తెలిపారు. మండలంలో సామాజిక సేవ కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు.

'సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి'

వంగూరు : వీఓఏలకు చాలీచాలని వేతనాలు ఇస్తూ ఈ ప్రభుత్వాలు మాకు లోకయ పని గవర్నమెంట్ ఒక యాప్ తీసుకొచ్చి మాకు కనీస సౌకర్యాలు కల్పించకుం డా ఫోన్లు వ్యాధులు ఇవ్వకుండా మీరే తెచ్చుకోండి అనటం ఎంత వరకు సమంజసమని వీఓఏల మండల అధ్యక్షులు మీసాల జంగయ్య ప్రధాన కార్యదర్శి బండపల్లి రామస్వామి అన్నారు. ఈనెల 16న జరగబోయే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని, 16 నుంచి విధులకు రావడం లేదని ఏపీఎం చంద్రయ్యకు వినతి పత్రం అందజేశారు. వీఓఏలు మీ దగ్గర డబ్బులు లేకపోతే అప్పు తెచ్చుకోండి అప్పు తెచ్చుకొని మీరు ఫోన్లు తెచ్చుకొని మీరు ఈ లోకయాప్ కచ్చితంగా మీరు చేయాలనీ డిమాండ్ చేయడం సరికాదన్నారు. ఉదయం 11గంటల నుంచి సాయంత్రం వరకు పని భారాన్ని మోపటం లోకయాప్ ద్వారా చేయాలని ఇబ్బందులు పెట్టడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. గ్రామ సంఘాల గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా వీఓఏల వ్యక్తిగత ఖాతాలో జమచేయాలన్నారు. నాలుగు లేబర్ కోడులను రద్దుచేసి, రూ.10లక్షల భీమా సౌకర్యం కల్పించి, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవికిరణ్, విష్ణు, జగపతి, సువర్ణ, దివ్య, రూపిని, విమల, లక్ష్మి, తదితరులు ఉన్నారు.

ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

కల్వకుర్తి : పట్టణంలో ఆరుగురు పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. బుధవారం మధ్యాహ్నం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో పేకాట ఆడుతున్నారన్న పక్క సమాచారంతో దాడులు నిర్వహించగా ఆరుగురు పేకాట ఆడుతూ పట్టుబడినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.4,260 స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. పేకాట రాయుళ్లపై కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. పట్టణంలో అసాంఘిక కార్యక్రమాలకు ఎలాంటి తావు లేదని ఆయన హెచ్చరించారు. ఎక్కడైనా పేకాట ఆడుతున్నట్లు ప్రజలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

నేషనల్ హైవే రోడ్డు పనుల పరిశీలన

పెంట్లవెల్లి : మండల పరిధిలోని మల్లేశ్వరం గ్రామంలో సోమశిల- సిద్దేశ్వరం కేబుల్ బ్రిడ్జికి సంబంధించి 167 కే జాతీయ రహదారి రోడ్డు పనుల పట్ల బుధవారం నేషనల్ హైవే అధికారులు, మండల తహసీల్దార్ హిమబిందువులు, ఫారెస్ట్ అధికారులు కలిసి రోడ్ హైవే పనులను సర్వే నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ హైవే అధికారుల ఆదేశాల మేరకు ఈ యొక్క రోడ్డు హైవే పనులను చేపట్టామని, తదినంతారం యొక్క నివేదికను హైవే అధికారులకు పంపామన్నారు. కార్యక్రమంలో పెంట్లవెల్లి, కొల్లాపూర్ సర్వేయర్లు ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలించిన

పెంట్లవెల్లి : మండలంలోని మంచాలకట్ట గ్రామంలో బుధవారం పలు అభివృద్ధి పనులను మంచాలకట్ట స్పెషల్ అధికారి విజయ్ గౌడ్ సందర్శించారు. అనంతరం గ్రామంలోని కాలనీలు తిరిగి అభివృద్ధి పనులపై పలు ప్రజలతో చర్చించారు. ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి పనుల పట్ల కృషి చేస్తామన్నారు. అంతేకాకుండా ఎటువంటి సమస్య ఉన్న తమతో తెలపాలని పంచాయతీ కార్యదర్శి అశ్వినికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు, గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

సమావేశానికి విధిగా హాజరుకావాలి : ఎమ్మెల్యే

కందనూలు : ప్రతి శాఖ మండల స్థాయి అధికారి మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి విధిగా హాజరై సభ్యుల ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు ఆయనను సన్మానించారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రజల కోసం ప్రవేశపెడుతూ ముందుకు సాగుతుంటే సమీక్ష సమావేశానికి హాజరు కాకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. వచ్చే సమావేశానికి విధిగా అధికారులంతా హాజరు అయ్యే విధంగా ముందస్తుగానే సమాచారం ఇవ్వాలని ఎంపీడీవోకు సూచించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు. ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎస్ఐని కలిసిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-కోడేరు

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ కురుమూర్తిని సీపీఐ(ఎం) నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్ఐని కలిసిన వారిలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పి.నరసింహతోపాటు, నాయకులు వి.రాజేష్, వి.రవి, పి.రవి, ఎస్.నరసింహ, ఏం. చంద్రశేఖర్, బి.రాజేష్, డి.శివయ్య, ఎత్తం సీపీఐ(ఎం) నాయకులు శ్రీను, రామచంద్రయ్య, సీతారాములు, పర్వతాలు, శివ, తదితరులు పాల్గొన్నారు.

మెన్ సరిగా లేదని ..
రోడ్డు ఎక్కిన గురుకుల పాఠశాల విద్యార్థులు



ధరూర్ : గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డి మండల గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు సరైన మధ్యాహ్న భోజనంలో మెను సక్రమంగా పెట్టడం లేదని, మండలంలోని మల్లబీడ్ గ్రామం లోని గురుకుల పాఠశాల నుంచి ధరూర్ మీదుగా గద్వాల కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడానికి రోడ్డు ఎక్కిన గురుకుల పాఠశాల విద్యార్థులు, వారిని ధరూర్ గ్రామ శివారులో ధరూర్ పోలీసు అధికారులు విద్యార్థులను నచ్చే చెప్పేందుకు ప్రయత్నం చేశారు.. కానీ విద్యార్థులు రోడ్డుపై నిరసనకు దిగారు. వెంటనే ఈ సమస్యపై కలెక్టర్ దృష్టి సారించి పరిష్కారం చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

23న పట్టుబడ్డ వాహనాలకు వేలం



- అదనపు ఎస్పీ నాగేంద్రుడు

నారాయణపేట టౌన్ : ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. నారాయణపేట జిల్లా మక్తల్ పోలీసు శాఖ తనిఖీలలో పట్టు బడ్డ, వదిలివేయబడిన, దొరికిన వాహనాలను ఎవరు తీసుకొని పోనంధున వాటిని ఫిబ్రవరి 23న మక్తల్ పోలీస్ స్టేషన్లో బహిరంగ వేలం వేయడం జరుగుతుందని అదనపు ఎస్పీ నాగేంద్రుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు శాఖ ఆధీనంలో 16 వాహనాలు ఉన్నట్లు తెలిపారు. ఇందులో ఒక ఏసీ, 15 ద్విచక్ర వాహనాలు, మొత్తం 16 వాహనాలు ఉన్నట్లు తెలిపారు. ఇందులో ఎవరివైన వాహనాలు ఉంటే ఆ వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ నెంబర్, ఇంజన్ నెంబర్, చాసిస్ నెంబర్ ఆధారంగా గుర్తించి బాధితులకు అప్పగించడం జరుగుతుంధన్నారు. సర్టిఫికట్లు తీసుకొని నేరుగా ఆర్ఎస్ఐ శివ శంకర్ ఎంటిఓ, నారాయణపేట సెల్ నంబర్ 8712670390 ను సంప్రధించాలని అన్నారు. ఈ వాహనాలను ఎవరు స్వీకరించని పక్షంలో వాటినీ ఈ నెల 23.02.2024 నాడు చట్టప్రకారం బహిరంగ వేలం వేయబడుతుందని అదనపు ఎస్పీ తెలిపారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ



జోగులాంబ గద్వాల : 16న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ కోరారు. సీఐటీయూ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించి కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, మధ్యాహ్న భోజనాన్ని ప్రైవేటు స్వచ్ఛంద సంస్థలకు అప్పజంపడం విరమించుకొని ఉద్యోగ భద్రత కల్పించి ప్రమాద బీమా పి ఎఫ్ ఈ ఎస్ ఐ సౌకర్యం కల్పించి కాటన్ బట్టల యూనిఫామ్ గుర్తింపు కార్డులు ఇవ్వాలని గుడ్డు కదనంగా బడ్జెట్ కేటాయించి అవసరమైన గ్యాస్ సబ్సిడీ ఇవ్వాలని వంట షెడ్లు నిర్మించి వంట పాత్రలు ఇవ్వాలని, అలాగే అక్రమ తొలగింపులు ఆపి సామాజిక పద్ధతి కల్పించాలని కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడలను రద్దుచేసి 2022 నూతన విద్య విధానం చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర స్కీములకు బడ్జెట్ పెంచాలని , ఈనెల 16న దేశవ్యాప్త జరిగే సమ్మె లో మధ్యాహ్న భోజన కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాధమ్మ శేషమ్మ వీరేశమ్మ పరిమళ మల్లేశ్వరి లక్ష్మి అడివమ్మా గోవిందమ్మ గోకరమ్మ తదితరులు పాల్గొన్నారు

కేటీదొడ్డికి స్పెషల్ ఆఫీసర్‌గా..
ఏఈ లక్ష్మీనారాయణ



ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి గ్రామానికి నూతన స్పెషల్ ఆఫీసర్‌గా భాద్యతలు స్వీకరించిన ఇరిగేషన్ శాఖ ఏఈ లక్ష్మీనారాయణని కేటీదొడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సభలో డోజర్ తో రైతు వేదిక నుంచి రోడ్డు వరకు పైన ఉన్న మట్టి తీయుట , కరెంట్ స్తంభాలకు బల్బులు వేయుట, రోడ్డు ఇరువైపులా చెట్లు నాటడం తదితర పనులను తీర్మానించారు. స్పెషల్ ఆఫీసర్ ఆయా వార్డులలో డ్రైనేజీ కాలువలను పరిశీలించి వాటికి అవసరమైన సామగ్రిని వెంటనే తెప్పించి రెండు మూడు రోజుల్లో మరమ్మతులు చేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కే.విష్ణుచిత్తుడు, కె.తిరుపతి, బి. జంగిలప్ప, రామకృష్ణ,మైబు, వీరన్న వీరేష్,గ్రామ పంచాయతీ కార్యదర్శి రంగన్న, పంచాయతీ కార్మికులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రమబాయి,అంబేద్కర్ జయంతి



ధరూర్ : గద్వాల్ నియోజకవర్గ ధరూరు మండల కేంద్రంలో వైయస్సార్ విగ్రహం దగ్గర బీఎస్పీ ఆధ్వర్యంలో రమబాయి అంబేద్కర్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. గద్వాల్ నియోజకవర్గ పరిధిలో రమభాయి అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా గద్వాల్ జిల్లా ఉపాధ్యక్షులు మనికుమార్ పూలమాల వేశారు. గద్వాల్ నియోజకవర్గ బీఎస్పీ ఇంచార్జి సునంద్ మాట్లాడుతూ రమబాయి హక్కుల కోసం పాటు పడిన వ్యక్తి అన్నారు. అంబేద్కర్ కి వెన్నంటి ఉంటు గొప్ప త్యాగమూర్తి అన్నారు. తన పిల్లల చనిపోయిన నా అణగారిన వర్గాల పిల్లలు తన పిల్లలు అని పీడిత జాతి బిడ్డల కోసం బతికిన వారు రమభాయు అని అన్నారు. అదేవిధంగా అనిల్ , గద్వాల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సవారన్న ,ఉపేంద్ర , సికిందర్ గారు,కొమ్ముల ప్రవీణ్ కుమార్ , సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలి

– మండల అభివృద్ధి అధికారి రమణ రావు



ఉండవల్లి : గ్రామాలు పరిశుభ్రంగా ఉండేందుకు అధికారుల చర్యలు తీసుకోవాలని మండల అభివృద్ధి అధికారి రమణారావు అన్నారు. మనపాడు మండల కేంద్రంలో పరిశుభ్రతపై పరిరక్షణ చేశారు. చెత్తాచెదారం లేకుండా శుభ్రంగా నిత్యం ఉడ్చాలని ప్లాస్టిక్ కవర్లు నిషేధించి పొడి తడి చెత్తను వేరువేరుగా చేసి డంపింగ్ యార్డ్‌లో వేసి వర్మ కంపోస్టులు తయారు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల్లోనూ పంచాయతీ కార్యదర్శులు బాధ్యత వహించి నిత్యం పరిరక్షణ చేయాలన్నారు. తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీళ్లు అందే విధంగా చూడాలని అన్నారు. హరిత హారం కింద నాటిన మొక్కలను సంరక్షించాలని, మొక్కలు నీళ్లు పోసి పచ్చదనం ఉండే విధంగా చూడాలని సూచించారు. గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగుతున్న నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రోజువారీగా రికార్డు పుస్తకాన్ని మెయింటైన్ చేసి ఏ పనులు జరిగినవి పూర్తి సమాచారం పొద్దపచ్చి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచా యతీ అధికారి అంజిరెడ్డి పంచాయతీ కార్యదర్శి మహేష్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి కృషి

- జిల్లా అధ్యక్షులు ఇంద్రకంటి వెంకటేష్



వీపనగండ్ల : కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం ఎన్నికల ముందు ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలలో ఇప్పటికే ఆరోగ్యశ్రీ పథకానికి 10 లక్షల పెంపు, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అమలు చేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా గృహ జ్యోతి పథకం ద్వారా గ్రామాలలో విద్యుత్ శాఖ అధికారులు రేషన్ కార్డు, ఆధార్ కార్డు పత్రాలను తీసుకొని డాటా ఎంట్రీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీల అమలులో భాగంగా గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందించనున్నట్లు పేర్కొన్నారు విద్యుత్ అధికారులే నేరుగా లబ్ధిదారుల ఇంటికి వచ్చి ఆధార్ కార్డు ,రేషన్ కార్డు జిరాక్స్ పత్రాలను తీసుకుంటున్నారని వివరించారు ఈ రెండు రకాల పత్రాలను అధికారులకు లేదా సిబ్బందికి అందజే యాలని అర్హులైన వారందరూ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసి మాట నిలబెట్టుకోవడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

జీపీ కార్యాలయంలో పింఛన్ ఇవ్వాలని నిరసన

- జీపీ కార్యాలయాన్ని దిగ్బంధం చేసిన పింఛన్ లబ్ధిదారులు
- పింఛన్ చెల్లించకపోతే కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా
- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం బాల్యానాయక్



పానగల్ : పాన్‌గల్ మండలం తెల్ల రాళ్లపల్లి తండాలో పింఛన్దారులు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు రెండు గంటల పాటు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం బాల్య నాయక్ , ఆ గ్రామ మాజీ సర్పంచ్ శాంతమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల ఒకటో తేదీన పింఛన్ ఇవ్వాల్సిన ప్రభుత్వం తర్వాత తండాలో మూడు నెలలు గడిచిన పింఛన్ ఇవ్వలేదని ఆరోపించారు. లబ్ధిదారులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. పింఛన్ ఇవ్వాలని ఇంత అధికారులకు అడిగితే ఇప్పుడు అప్పుడు కాలయాపన చేస్తూ సకాలంలో పింఛన్ ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పింఛన్ రాకపోవడంతో తమ పూట గడవలేని పరిస్థితిలో ఉన్నామని వృద్ధులు తమ ఆందోళన చేస్తున్నట్లు పేర్కొన్నారు. బుధవారం చివరి రోజు పింఛన్ ఇచ్చిన తేదీ గడు అయిపోయినప్పటికీ పింఛన్ ఇచ్చి అధికారులు రావడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. పింఛన్ చెల్లించనిచో జిల్లా కలెక్టర్ కార్యాలయం , పీడీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో పింఛన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన సీపీఐ(ఎం) నాయకులు



పెబ్బేరు : పెబ్బేరు పోలీస్ స్టేషన్ కు కొత్తగా వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ హరి ప్రసాద్ రెడ్డినీ సీపీఐ(ఎం) నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో స్వాగతం పలికారు. సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు మండల రాజు, పెబ్బేరు మండల సీపీఐ(ఎం) పార్టీ కన్వీనర్ ఎండీ ఖాజా, సీపీఐ(ఎం) పార్టీ మండల నాయకులు హుస్సేన్ తుఫాన్ కలిసి శాంతి భద్రతల విషయంలో దారి దోపిడీ జరుగుతున్న వాటిపై, చిన్న చిన్న పిల్లలకు ఈ పట్టణంలో చుట్టుముట్టు గ్రామాలలో మాదగద్రవ్యాలను గుట్టు చప్పుడు కాకుండా వ్యాపారం కొనసాగిస్తున్న వారిని, గంజాయి లాంటి మత్తు పదార్థాలతో పిల్లలు చెడిపోతున్నటువంటి వాటిపై దృష్టి సారించి ఈ డ్రగ్స్ మత్తు పదార్థాలు అమ్మే వారిపై నిఘా ఉంచి వారిని కఠినంగా శిక్షించాలని, ముక్కుపచ్చులారని పిల్లలు వాటికి బానిసలై కుటుంబాలకు కడుపుకోత మిగిస్తున్నారని ఎస్ఐ దృష్టికి తెచ్చినటు తెలిపారు.

సీఐని కలిసిన జెడ్పీటీసీ

మదనాపురం : ఆత్మకూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన శివ కుమార్ ను మదనాపురం మండల జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ బుదవారం కలిశారు. మండల నాయకులతో కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిదంగా మదనాపురం మండల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నూతన ఎస్సై శేఖర్ రెడ్డిని కలిసి సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్ల యాదగిరి,మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, యూత్ మండల అధ్యక్షులు రాజ్ కుమార్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు రామ్ నారాయణ, కురుమూర్తి,శివ శంకర్,కోట్ల తిరుపతయ్య,డైరెక్టర్ సత్యం యాదవ్, పట్టణ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు గన్నేపల్లి మనోజ్ కుమార్,నాయకులు ప్రవీణ్ రెడ్డి,అచ్యుతా రెడ్డి, వెంకటేష్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

జామా మసీదు కార్యదర్శిని పరామర్శించిన మాజీ మంత్రి



వనపర్తి : ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న మహమూద్. అబ్దులుద్దీన్ గారిని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గారు వారి ఇంటికి వెళ్ళి పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని పలు సూచనలు చేశారు.త్వరగా కోలుకోవాలని కోరారు. నిరంజన్ రెడ్డి వెంట పి.రమేష్ గౌడ్, వాకిటి. శ్రీధర్, నందిమల్ల.అశోక్, నీలస్వామి,సయ్యద్. జమేల్, జోహెబ్, చిట్యాల రాము, మంద రాము, పాషా, రాజోలి నిరంజన్, రమేష్ ఉన్నారు.

బాలికల వసతి గృహం తనిఖీ

నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహంను జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కృష్ణమాచారి బుధవారం తనిఖీ చేశారు. వసతి గృహ పరిసరాలు, మరుగుదొడ్ల పరిశుభ్రతను, పరిశీలించి వంట రూములో వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. అనంతరము విద్యార్థినిలతో వ్యక్తిగత పరిశుభ్రత, ప్రతి రోజు ఇస్తున్న మెనూ, చదువు విషయమై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులతో మాట్లాడుతూ 10వతరగతి పరీక్షలు సమీపి స్తున్నందున కాలాన్ని వృథా చేయకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఆరో గ్యంగా ఉంటూ మంచిగా చదువు కోవాలని సూచించారు. సిబ్బందితో మాట్లా డుతూ విద్యార్థినులకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ వారి బాగోగులు , చూసుకోవాలని ఆదేశించారు. విద్యార్థినులతో కలసి ధ్యానం, యోగాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రేణుక, సిబ్బంది పాల్గొన్నారు.



ఉపాధి పనుల పరిశీలన



హన్వాడ : మండలంలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో గావ్‌చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ నాయకులు గ్రామా అభియాన్ ఇంచార్జ్ కుమార్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్ రెడ్డి బుధవారం ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలతో మాట్లాడుతూ సరైన సమయంలో డబ్బులు వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో రంజిత్ , కృష్ణ , అంజి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ

- సైబర్ నేరాలకు పాల్పడిన ముగ్గురికి పీటీ వారెంట్ అమలు, రిమండ్ కు తరలింపు
- సైబర్ నేరాలకు గురైతే 1930కు సమచారం అందించాలి
- పోలీస్ స్టేషన్ లో రిపోర్ట్ చేయండి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కాలానుగుణంగా పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, చిన్న చిన్న తప్పిదాల వల్ల సైబర్ నేరాలకు గురై విలువైన డబ్బును పోగొట్టుకోవద్దని ఎస్పీ రితి రాజ్ సూచించారు. జిల్లాలో సైబర్ నేరాలను అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యలను తెలియజేస్తూ ప్రజలు నేరాలకు గురికాకుండా ఉండవలసిన అవశ్యకతను ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.

ముగ్గురు సైబర్ నేరస్థులకు రిమాండ్..

జిల్లా కేంద్రంలో కొందరికి ఫోన్ చేసి క్రెడిట్ కార్డ్ లిమిట్ పెంచుకోవాలని లింక్ పంపి దానిని క్లిక్ చేసిన వెంటనే నేరస్థులు వాళ్ళకు కాల్ చేసి వివరాలు అడిగి ఆనంతరం 3 దశలలో రూ.25490/- రూపాయలు దోచారని పేర్కొన్నారు. మరోక కేసులో ఇన్‌స్టాగ్రాంలో తక్కువ రేట్‌కు మొబైల్స్ అమ్ముతామని, ఆర్మీ వాళ్ళం అంటూ అడ్స్ ఇవ్వగా బాధితుడు వారికి కాల్ చేసి వివరాలూ అడుగగా అందుకు వారు కొరియర్ ,తదితర చార్జెస్ కింద రూ.8100/-లు వారి అకౌంట్ లోకి వేసుకోగా బాధితుల ఫిర్యాదు పై ఐటీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి ఝార్కండ్ , రాజస్థాన్ రాష్ట్రల కు చెందిన ముగ్గురు నేరస్తులను (ఒక కేసులో ఒకరు , ఇక కేసులో ఇద్దరు) డబ్బులు మార్పిడీ జరిగిన అకౌంట్స్, ఫోన్ నం ఇతర సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను గుర్తించి పీటీ వారెంట్ లు అమలు పరచి మహబూబ్ నగర్ జైలు రిమాండ్ కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు. బ్యాంక్ వారు ఎలాంటి మెసేజ్ లు గాని, లింక్స్ పంపరని గ్రహించాలని, ఏమైన సందేహాలు ఉంటే బ్యాంక్ కు వెళ్లి నిర్ధారించుకోవాలని సూచించారు. ఆన్లైన్ లో తక్కువ రేటుకు వస్తువులు వస్తయంటే నమ్మవద్దు అని, ప్రజలు ,గ్రూప్ లలో లేదా వ్యక్తిగత నెంబర్ లకు అపరిచిత వ్యక్తుల నుంచి ఎస్ఎంఎస్, వాట్సాప్, ట్విట్టర్, ద్వారా కలర్ లింక్స్ ను క్లిక్ చేసి మోసపోవద్దని, అలా వచ్చే మెసేజ్ లకు స్పందించవద్దు, చిన్న చిన్న తప్పిదాలతో కష్టపడి సంపాధించిన డబ్బును పోగొట్టుకోవద్దని ప్రజలకు సూచించారు. బ్యాంక్ వినియోగదారులకు బ్యాంక్ అధికారులు ఎలాంటి సందర్భాల్లో మొబైల్ ద్వారా సంప్రదించి వివరాలు అడగరని, దీన్ని దృష్టిలో ఉంచుకొని బ్యాంక్ నుంచి కాల్ చేస్తున్నాం అని వచ్చే ఎలాంటి కాల్స్ కి సమాధానం ఇవ్వకూడదని అన్నారు. ఇంకా చాలా రకాలుగా సైబర్ నేరాగాళ్లు కొత్త కొత్త ఆలోచనలతో సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, సైబర్ మోసం జరిగిన వెంటనే స్పందించి 1930 కి కాల్ చేస్తే మోసపూరిత డబ్బు సైబర్ నేరగాళ్ల చేతికిపోకుండా ఫ్రీజ్ చేయవచ్చు, చీజక్మ్రా జూశీలిఖశ్రీ (ఘఘఘ.ఎఎవలీఎలీఱఎవ.స్రశీజ.ఱఅలో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారని పేర్కొన్నారు. తద్వారా పోయిన డబ్బులు రికవరీ చేసుకునే అవకాశం ఉందని సూచించారు. సైబర్ నేరాలకు గురైన వారుతప్పకుండా పోలీస్ స్టేషన్‌లో కేసునమోదు చేసుకోవాలని సూచించారు.

ఆడపిల్లలు చదువులో రాణించాలి : ఎంపీపీ



గట్టు : ఆడపిల్లలు చదువులో రాణించాలని ఎంపీపీ విజయ్ కుమార్ , జెడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు. ఎంజీఆర్ ఫౌండేషన్ అర్గనైజర్ రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఎంవీఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలం మదర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వారు హాజరై మాట్లాడుతూ మండలంలో ఉపాధ్యాయుల కొరత ఉన్నది మాత్రం వాస్తవమే. ప్రతి ఆడపిల్లను చదివించాలని వారన్నారు. మండలంలో బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత పిల్లల తల్లిదండ్రులపై ఉంటుందని అన్నారు. ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్న పిల్లల భవిష్యత్ మార్చాలన్న ఇంట్లో చదువుకున్న వారు ఉంటేనే చదువు విలువ తెలుస్తుందన్నారు. బాల్య వివాహాలు వల్ల ఎన్నో అనర్థాలు జరుగుతాయని, రాబోయే రోజుల్లో కూడా వారికి శరీరం సహకరించదని పేర్కొన్నారు. వలసలను అరికట్టాల్సిన బాధ్యత మన పైనే ఉంటుందని తెలిపారు. గామాన్ని పరిశుభ్రంగా ఉంచు కోవాలని సూచించారు. గ్రామంలోని ఇంకుడుగుంతలు, మరు గుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోని ఏపీవో మహేష్ , మాజీ సింగల్ విండో చైర్మన్ అంగడి బసవరాజ్ జిల్లా కో ఆప్షన్ నెంబర్ హిమాబ్ సాబ్ , జిల్లా ఎంబీఏ అనేటర్ సాయికుమార్, హద్వా కన్వీనర్ ఏ నర్మదా కమ్మరి రమేష్ మండల కన్వీనర్ సదానందం చాగదోన ముని చంద్ర గౌడ్ వివిధ గ్రామాలను మహిళలు ఎం.ఎఫ్ ఫౌండేషన్ వాలంటరీలో తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



ఊట్కూర్ : మండలంలోని లక్ష్మీ పల్లి గ్రామానికి చెందిన దాదాపు 20 మంది మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

పెబ్బేరు : వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పెబ్బేరు మండలానికి అభివృద్ధి కోసం ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద రూ. 2.07(రెండు కోట్ల ఏడు లక్షలు) వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మేఘారెడ్డి మంజూరు చేయడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డికి వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, మండల నాయకులు సత్యారెడ్డి,ఈశ్వర్ రెడ్డి, వినయ్, భగవంతు తదితరులు మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు



వీపనగండ్ల : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో గ్రామాల స్పెషల్ అధికారులు గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర ఆదేశానుసారం గ్రామసభలు నిర్వహించారు. వీపనగండ్లలో ఎంపీడీవో కథలప్ప మాట్లాడుతూ ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా 7 తారీఖు నుంచి 1 4వ తేదీ వరకు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించాలని అవగాహన కల్పిం చారు. అనంతరం పశువైద్యశాలకు పక్కనే ఉన్న శిథిలావస్థ భవనాన్ని పరిశీలి ంచారు. గోవర్ధనగిరి లో తహసీల్దార్ వరలక్ష్మి గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరేష్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ పాటవ పోటీల నిర్వహణ



నర్వ : జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం మండల స్థాయి ప్రతిభ పాటవ పోటీలనూ ఉందేకోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించడం జరిగింది. ఉపన్యాస పోటీలలో నర్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని ప్రత్యూష, పాటల పోటీలలో భవిత ఎంజేపీటీ నర్వ విద్యార్థిని, చిత్రాలేఖనంలో కేజీబీవీ నర్వ విద్యార్థిని ప్రతిభ కనబరిచడం జరిగింది. సైన్స్ కవిత్వం పోటీలో ఉందెకోడ్ జిల్లా పరిషత్ ఉన్నత విద్యార్థిని జే నందిని ప్రథమ స్థానాన్ని పొంది జిల్లా స్థాయి కి ఎంపికైనట్లు మండల నోడల్ ఆఫీసర్ రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమం లో సైన్స్ నోడల్ ఆఫీసర్ కోట్ల శ్రీనివాస్ వివిధ పాఠశాల ల సైన్స్ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక సంఘం నిధులపై అవగాహన

• జెడ్పీ చైర్ పర్సన్ కే.వనజ ఆంజనేయులు గౌడ్



నారాయణపేట టౌన్ : జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2024 – 25 సంవత్సరం గాను15వ ఆర్థిక సంఘం నిధులపై ప్రత్యేక సమావేశాన్ని బుధవారం జిల్లా పరిషత్ చైర్పర్సన్ కలాల్ వనజ ఆంజనేయులు గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టాలో గైడ్ లైన్స్ వివరాలు సంబంధిత శాఖల జిల్లా అధికారులు జెడ్పీటీసీలకు వివరించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీలు రఘుపతి రెడ్డి, ప్రకాష్ రెడ్డి, అంజలి ,శ్రీ అశోక్ గౌడ్, లావణ్య, కొప్షన్ సభ్యులు తాజుద్దీన్, జెడ్పీ సీఈఓ శైలజ, డిప్యూటీ సీఈవో జ్యోతి, మిషన్ భగీరథ ఈఈ రంగారావు, డీఆర్డీఏ పీడీ గోపాల్ నాయక్, జిల్లా అగ్రికల్చర్ అధికారి జాన్ సుధాకర్, ఫిషరీస్ అధికారి రాణా ప్రతాప్, వెటర్నరీ అధికారి శ్రీనివాస్ విద్యాశాఖ అధికారి పాల్గొన్నారు.

ఎస్ఐకి శుభాకాంక్షలు



ఆత్మకూరు : అమరచింత మండలానికి నూతనంగా ఇటీవల బదిలీపై వచ్చిన ఎస్సై బీ. సురేష్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐకి శాలువా, పూలదండ వేసి, స్వీట్ల పంచి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి, రాష్ట్ర కల్లు గీత సంఘం చైర్మన్ కే. నాగరాజ్ గౌడ్ ,అక్షర స్కూల్ కరెస్పాండెంట్ నాగేశ్వర్, ఆత్మకూరు మండల జనరల్ సెక్రటరీ రవీందర్ ,కేశవ్ యాదవ్ ,వంశీ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆన్లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై



ఆత్మకూరు : క్రెడిట్ కార్డ్, సైబర్ నేరాలు, ఆన్లైన్ పేమెంట్ లపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ నరేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు మీయొక్క క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామని ,కాల్ వస్తే నమ్మ వద్దని, క్రెడిట్, డిబెట్ కార్డు మోసాలపై జాగ్రత్తగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు కొన్ని మెసేజ్లు పంపుతు అందులో పేర్కొన్న టాస్క్ పూర్తి చేస్తే డబ్బులు మీ ఖాతాలో వేస్తామని చెప్పి మోసాలు చేస్తుంటారని కావున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ఆన్లైన్లో నేరాలు మోసాలు పెరుగుతున్నందున వీలైనంతవరకు అనుమానాస్పద మెసేజ్లు లింకులపై క్లిక్ చేయవద్దని, మీ బ్యాంకు వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు చెప్పవద్దని, ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పారిశుధ్య వారోత్సవాలు ప్రారంభం



ఆత్మకురు : ఆత్మకూరు, అమరచింత మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో బుధవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం ప్రారంభమైంది. ఆత్మకూరు మండలంలోని గుంటి పల్లి గ్రామంలో గ్రామ ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో గ్రామంలో రోడ్లు, మురికి కాలువ శుభ్రం చేయుట, దోమల నివారణ చర్యలు, ఇంకుడు గుంతల నిర్మాణం వంటివి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూరాల ఎంపీటీసీ పరమేష్, పంచాయతీ కార్యదర్శి సుచరిత, మరియు గ్రామ పంచాయతీ కార్మికులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబసభ్యులకు పరామర్శ



ఆత్మకూరు : అమరచింత మండల కేంద్రానికి చెందిన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్యామ్ సోదరుడు మోసెస్ మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి బుధవారం ఆయన అంత్యక్రియలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

క్రిష్ణా : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కృష్ణా మండల ఎస్సై మహమ్మద్ నవీన్ సూచించారు, బుధవారం మండల పరిధిలోని గుడెబల్లూర్ గ్రామంలో విద్యార్థులు యువకులు గ్రామస్తులతో మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి మీ పేరు మీద మా యాప్ లో లోన్ వచ్చింది.. కావాలంటే యాప్ ఇన్స్టాల్ చేసి చెక్ చేసుకోండి అంటే నమ్మకండి ఆ యాప్ ద్వారా మీ వ్యక్తిగత వివరాలు సేకరించి మోసం చేస్తారని తెలిపారు. సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలు మీకు గిఫ్ట్ లు వచ్చాయని, మీరు లక్కీ డ్రాలో గెలుపొందారాని, ఆన్లైన్లో తక్కువ ధరకే వాహనాలు, వస్తువులు దొరుకుతున్నాయని ఇలా మోసాలు చేయడం జరుగుతుంది వాటిని నమ్మరాదని పోలీసులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రామస్వామి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నిలువురాళ్లు విద్యా మాసపత్రిక విద్యార్థులకు వరం

– ఎమ్మెల్యేలు డా.చిట్టెం పర్ణికారెడ్డి, వాకిటి శ్రీహరి



నారాయణపేట టౌన్ : జిల్లా విద్యాశాఖ కార్యాలయ అధికారులు, విద్యా ప్రగతి స్ఫూర్తిదాయక కథనాల మాసపత్రిక నిలువు రాళ్ల ప్రతిని శాసన సభ్యులు డా.చిట్టెం పర్ణికారెడ్డి, మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరిలకు జిల్లా ఏఎమ్ఓ విద్యాసాగర్, ఎస్.ఓలు నాగార్జున రెడ్డి, శ్రీనివాసులు సీఎమ్ఓ రాజేందర్ అందజేశారు. ఈ సందర్భంగా డా. చిట్టెం పర్ణికారెడ్డి మాట్లాడుతూ.. విద్యాభివృద్ధికి తను ఎప్పుడు ముందు ంటానని, చిన్నారులతో మాట్లాడడం ఉపాధాయ్యులను ప్రోత్సహించేలా వారి ఉత్తమ పద్ధతులను జిల్లా అంతటా తెలియజేసే పత్రికను తీసుకువచ్చిన విద్యాశాఖను అభినందించారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ విద్యకు తన నిధులల్లో 35 శాతం కేటాయిస్తానని, స్థానిక ముడుమాల్ నిలువురాళ్ళ ఖ్యాతిని అందరికి తెలియజేసేలా మౌలిక సదుపాయాలను కల్పిస్తానని, విద్యార్థులకు,పాఠశాలభివృద్ధికి ఎల్లపుడు సహాయం అందిస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లో మొదటి సారి మన జిల్లా నుంచి విద్య మాస పత్రిక వెలువడడం అభినందనియం అన్నారు. ఉపాధ్యాయులు తాము పాఠశాలలో కనబరచిన విద్యార్థుల సృజనాత్మకత, ఉత్తమ కార్యక్రమాల అంశాలను పేర్కొంటూ రూపొందుతున్న ఈ పత్రిక అభినందనీయమని, ఈ మాస పత్రిక లో జిల్లా విద్యాశాఖ, ఉపాధ్యాయులందరు స్పందించి తమ రచనలను, అమూల్యమైన సూచనలను అందజేస్తూ మాసపత్రికను ప్రతినెల విజయవంతం చేయాలని కోరారు. మాసపత్రిక రచనకు కృషి చేసిన డీఆర్పీ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణ రాష్ట్రంలో నారాయణపేట జిల్లా విద్యాశాఖ నుండి నిలువురాళ్లు పేరుతో వెలువ డుతున్న ఈ విద్యా ప్రగతి సంచిక జిల్లాలో ఉన్నటువంటి 672 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలకు దాతల సహకారంతో ఉచితంగా అందించబడుతుంది. ఈ సంచికలో పాఠశాల యొక్క అభివృద్ధి, బాల బాలికల యొక్క మానసిక వికాసం కొరకు అంశాలు, పాఠశాలలో జరుగుతున్నటువంటి ముఖ్యమైన దినోత్సవాలు , సులభతరమైనటువంటి బోధన వ్యూహాలు, ఉత్తమ ఫలితాల పాఠశాల వివ రాలు, పిల్లల సృజనాత్మక అంశాలు, సూక్తులు క్విజ్ తదితర అంశాలను పొందు పరిచి ప్రతినెల ఈ మాసపత్రికను పాఠశాలలకు చేరవేస్తామని సంపాదకులు ఏఎంఓ విద్యాసాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఎమ్ ఓ రాజేంద్ర కుమార్, ఎస్ ఓ లు నాగార్జున రెడ్డి, శ్రీనివాస్ మరియు జిల్లా యువజన క్రీడల అధికారి శెట్టి వెంకటేష్, జిల్లా రిసోర్స్ పర్సన్స్ నరేందర్, రాఘవేంద్ర, శ్రీనివాస్, శ్రీకాంత్, భాస్కర్ రెడ్డి , అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

కన్నడ మీడియంతో పాటు తెలుగు మీడియంను ప్రారంభించండి

- మండలంలో ఎరువుల రేక్ పాయింట్ కేంద్రం ఏర్పాటు
- పాత గ్రామ పంచాయతీలోకి అంగన్వాడి కేంద్రాలు
- 30 శాతం నిధులకు పాఠశాలల అభివృద్ధికి వెచ్చిస్తా
- వీధి దీపాలకు ప్రత్యేక లైన్ ఏర్పాటు చేయాలి
- ఆమ్లెట్ విలేజ్ లోని బియ్యం సరుకుల వేయాలి
- మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి





క్రిష్ణా : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లోని పాఠశాలలో బోధిస్తున్న కన్నడ మీడియాతో పాటు తెలుగు మీడియంను సమాంతరంగా వచ్చే విద్య సంవత్సరం నుంచి ప్రారంభించాలని మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పూర్ణిమ పాటిల్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో సర్పంచ్ స్థానంలో ప్రత్యేక అధికారులు ఎంపీటీసీలు పాల్గొని మొదటిగా వ్యవసాయ శాఖ, విద్యా, స్త్రీ సంక్షేమ, విద్యుత్, రెవెన్యూ, ఉపాధి హామీ శాఖలపై అధికారులు తమ శాఖకు సంబంధించిన నివేదికను చదివి వినిపించారు. తదనంతరం ఎమ్మెల్యే వ్యవసాయ శాఖ సంబంధించిన విషయాలపై మాట్లాడుతూ రైతులకు ఎరువుల ప్రతి బస్తాపై రూ.60 నుండి 68 వరకు అధిక భారం పడుతుందని దానిని దృష్టిలో ఉంచుకొని మండలంలో ఎరువుల రేక్ పాయింట్ కేంద్రం ఏర్పాటు చేయుటకు రైతులకు అవసరమైన మందు పిచికారి డ్రోన్లు, టార్పలిన్ బర్కల అవసరాలను పంపిణీ చేయుటకు ప్రభుత్వానికి నివేదిస్తానని తెలిపారు, అంగ న్వాడీ భవనాలు లేని గ్రామంలో పాత గ్రామపంచాయతీలోనే అంగన్వాడీ కేంద్రాలను నడిపించే విధంగా కలెక్టర్‌తో మాట్లాడుతానని చెప్పారు, ప్రతి గ్రామం లో వీధి దీపాల కొరకు ప్రత్యేక లైను ఏర్పాటు చేసి ఆటోమేటికుగా రాత్రి ఆరు గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు వీధి దీపాలు వెలిగే సౌకర్యాన్ని కల్పించాలని విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి ఏర్పాటుకు ప్రయత్నిస్తానాని ఆయన చెప్పారు, ప్రతి పాఠశాలలో ఎమ్మెల్యే నిధుల నుంచి మరుగుదొడ్లు, టాయిలెట్లను ఏర్పాటు చేస్తానని వచ్చిన నిధులలో 30 శాతం నిధులను పాఠశాల అభివృద్ధి కొరకే కేటాయిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు, ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లో బోధిస్తున్న కన్నడ మీడియంతో పాటు తెలుగు మీడియంను సమాంతరంగా వచ్చే విద్య సంవత్సరం నుండి బోధించాలని విద్యాశాఖ అధికారులకు ఆయన సూచించారు, అదేవిధంగా గ్రామపంచాయతీలకు అనుబంధ గ్రామాల ప్రజలు రేషన్ బియ్యం కొరకు దూర ప్రాంతాల నుంచి చాలా ఇబ్బందులు పడుతున్నరని ఈ సమస్యను అధిగమించడానికి అదే గ్రామంలోనే బియ్యం సరఫరా చేయుటకు ఏర్పాటు చేయాలని మండల తాసిల్దారుకు సూచించారు, గ్రామ రహదారిల ఇరువైపులా పెరిగిన కంప చెట్టుల వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక రోడ్డు ప్రమాదాలు జరిగే సంభావం ఉందని రోడ్డు ఇరువైపున ఉన్న కంప చెట్లను తొలగించాలని ఉపాధి హామీ అధికారులకు సూచించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆయా శాఖకు సంబంధించిన అధికారులు ఎజెండలో ఉన్న విషయాలను చదవకుండా ఆయా శాఖలకు సంబంధించిన రైతులకు ప్రజలకు కావలసిన అభివృద్ధి పనుల గురించి సమస్యల గురించి ఆ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు దానికి పరిష్కార దిశగా పూర్తి నివేదికతో ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దయాకర్ రెడ్డి ఎంపీడీవో యశోదమ్మ, ఏవో సుదర్శన్ గౌడ్, ఎంపీఓ రామన్న, వైస్ ఎంపీపీ ఈశ్వర్ గౌడ్ పాటిల్, ఎంపిటిసిలు నాగప్ప, నారాయణ, కోఆప్షన్ మెంబర్ అబ్దుల్ ఖాదర్, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు : సీఐ



ఊట్కూర్ : మక్తల్ పరిధిలో ఉన్న ఎన్ హెచ్-167 పై రోడ్డు ప్రమాదాలు నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు మక్తల్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు . బుధవారం. ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డితో కలిసి మక్తల్ పరిధిలో యాక్సిడెంట్ ప్రొన్ ఏరియాస్ 09 గుర్తించడం జరిగిందన్నారు. జాతీయ ప్రధాన రహదారికి కలు పుతూ ఉన్న గ్రామీణ రోడ్ల పై ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే వాటిని గుర్తించి గ్రామాల నుంచి హైవే పైకి వచ్చే రోడ్డుకు స్పీడ్ బ్రేకర్లు, వైట్ పాయింట్, సైన్ బోర్డ్స్ లేని వాటిని గుర్తించడం జరిగిందని వాటిని త్వరలో వేయించడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు మలుపుల దగ్గర సైన్ బోర్డ్స్ ఏర్పాటు తదితర చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ కు ప్రజల సహకారం ఎంతో అవసర మన్నారు. రహదారులపై వాహన దారులు ప్రయాణిస్తున్నప్పుడు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ సైన్ బోర్డ్స్‌ను గమనిస్తూ వెళ్లాలన్నారు. ద్విచక్ర వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవింగ్ చేసేవారు విధిగా సీట్ బెల్ట్ ధరించాలని. రహదారి పైకి వెళ్లే సమయంలో, రోడ్డు క్రాస్ చేసే సమయంలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు చిన్న పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వరాదని.మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని.మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదన్నారు ప్రతి ఒక్కరు డ్రైవింగ్ చేసి సమయంలో వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్స్ కలిగి ఉండాలని. ట్రిబుల్ రైడింగ్ లో వాహనలు వాహనాలు నడపరాదన్నారు. రష్ డ్రైవింగ్ చేయరాదు ప్రజలందరూ పై నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని సిఐ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ పాటు ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి పాల్గొన్నారు.

స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలి



నర్వ : ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలను పెంచుకునేందుకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు ఎంతో ఉపయోగపడతాయని, ఈ సమావేశాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పెద్ద కడుమూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నర్సిములు సూచించారు. బుధవారం పెద్ద కడుమూరు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశానికి నర్వ మండల పరిధిలోని రెండు కాంప్లెక్స్ ల నుంచి 50 శాతం ప్రాథమిక ఉపాధ్యాయులు హాజరయ్యారు. నర్వ కాంప్లెక్స్ సెక్రటరీ మల్లేష్ రిసోర్స్ పర్సన్ గా వ్యవహరిస్తూ ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో తొలిమెట్టు అమలులో భాగంగా విద్యార్థుల గణిత సామర్థ్యాలను మెరుగుపరచాలన్నారు. ముఖ్యంగా గణితం లోని గుణకార, భాగహార ప్రక్రియలను సులభంగా అర్థం చేయించటంపై దృష్టి పెట్టాలన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ విద్యార్థులలో గణిత భావనలను పెంపొందించుటకు బోధనోపకరణాలను ఉపయోగిస్తూ బోధించాలన్నారు. పుస్తకంలో ఉన్న కృత్యాలతో పాటు నిత్యజీవితంలో ఉపయోగించే అంశాలను జోడిస్తూ బోధన చేయాలన్నారు.జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిలువు రాళ్ల మ్యాగజిన్‌ను ప్రతి పాఠశాల లైబ్రరీలో అందు బాటులో ఉంచి విద్యార్థులు చదివేలా ప్రోత్సహి ంచాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యా యులు సత్యానారాయణ రెడ్డి, వెంకటన్న, తిరు పతయ్య, హరీష్, ప్రదీప్, ఉపాధ్యా యులు రవి కుమార్, విష్ణు, క్రిష్ణ, సీఆర్పీ నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాల్లో పాల్గొనాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం



ఊట్కూర్ : మక్తల్ పట్టణంలో ఈనెల 10 నుంచి 19 వరకు జరగబోయే బీరప్ప పండుగ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొ నాలని మక్తల్ నియోజకవర్గం వాకిటి శ్రీహరికి మహోత్సవ ఆహ్వాన పత్రి కను కురువ కులస్తులు , గుడి పెద్దలు అంద జేశారు. ఇందుకు ఎమ్మెల్యే సాను కులంగా స్పందించారు . ఈ నెల 10 నుంచి 19 వరకు జరగ బోయే మక్తల్ బీరప్ప బండారు మహోత్సవ ఆహ్వాన పత్రికను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో కురువ కులస్తులు గుడి పెద్దలు తది తరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఈవీఎంల తనిఖీ చేయాలి : కలెక్టర్



నారాయణపేట టౌన్ : రానున్న పార్లమెంట్ ఎన్నికల కొరకు నిర్వహిస్తున్న ఎఫ్.ఎల్.సి., ఈవియం లను భద్రప రచడం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం పరిశీలించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్ని కలను పురస్కరించుకొని నారాయణపేట జిల్లాలో వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో ఫిబ్రవరి 5 నుంచి 9 వరకు ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో చేపడుతున్న ఎఫ్ఎల్సి, ఎన్నికల ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఎఫ్.ఎల్.సీ నిర్వహణ, ఈవీఎం గోడౌన్‌లో ఈవీఎం బ్యాలెట్ యూనిట్(బి యు) కంట్రోలింగ్ యూనిట (సియు),వీవీప్యాట్ యంత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)అశోక్ కుమార్, ఆర్డీఓ రాంచందర్, అధికారులు పాల్గొన్నారు.

మల్లేపల్లిలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు



ఊట్కూర్ : మండలంలోని మల్లేపల్లి గ్రామంలో బుధవారం ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టారు. గ్రామంలోని వీధులను గ్రామపంచాయతీలో కార్మికులు పారిశుద్ధ్య పనులు చేపట్టారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ శుభ్రత పాటించాలని సూచించారు. గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయరాదని పేర్కొన్నారు. శుభ్రతలో మల్లెపల్లి గ్రామం ఆదర్శంగా నిలవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. వీటి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి. గ్రామ పెద్దలు కథలప్పలతో పాటు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

భీమా నదికి చెక్‌డ్యాం నిర్మించాలని వినతి

క్రిష్ణా : భీమా నది కింద సాగు చేసే పంట పొలాలకు సాగునీరు అందించాలని కుసుమూర్తి, తంగిడి గ్రామ రైతులు బుధవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతి పత్రం అందించారు. తంగిడీ లిఫ్ట్ ఇరిగేషన్ కింద సాగయే వందల ఎకరాల భూములకు సాగునీరు లేక వరి పంట పొలాలు ఎండుపోయేస్థితికి చేరుకున్నాయని రైతులు తమ ఆవేదనని ఎమ్మెల్యేకు తెలిపారు, అదేవిధంగా కృష్ణ, బీమా నదులు కలిసే ప్రాంతంలో బ్రిడ్జ్ కం బ్యారేజీ చెక్ డ్యామ్ ను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే శ్రీహరికి వినతి పత్రాన్ని అందించారు, తదనంతరం ఎమ్మెల్యే స్పందిస్తూ యాదగిరి జిల్లా అధికారులతో పాటు రాజకీయ నాయకులను సంప్రదించి భీమా నది తీరాప్రాంత రైతులకు ఈ యాసంగి పంట కాలానికి సరిపోయే సాగునీరును విడుదల చేసే విధంగా ప్రయత్నాలు చేస్తానని తెలిపారు, ఆదేవిధంగా బీమా కృష్ణ నదులకు చెక్ డ్యామును నిర్మించుటకు నా ప్రయత్నంలో భాగంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రిని కలిసి పూర్తి నివేదికను సమర్పించి వివరించానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లంకె దేవేంద్రప్ప, శరణప్పా, కృష్ణ, ఆ ప్రాంత రైతులు పాల్గొన్నారు.

కుతుబుద్దీన్ సేవలు అమోఘం

– రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు



ఆత్మకూరు : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా చైర్మన్ ఖాజా కుతుబుద్దీన్ అనారోగ్య కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో బుధవారం తుదిశ్వాస విడిచారు. వారి సేవలను స్మరిస్తూ వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఖాజా కుతుబుద్దీన్ చిత్ర పటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సుపెరింటెండెంట్ నరేందర్ కుమార్ మాట్లాడుతూ కుతుబుద్దీన్ మక్తల్ తహసీల్దారుగా 2000 సంవత్సరంలో పదవీ విరమణ పొంది. నాటి నుంచి ఉమ్మడి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి వేలాది రక్తదాన శిబిరాలు నిర్వహించి రక్తహీనతతో తలసేమియా తదితర వ్యాధులతో బాధపడుతున్న వారిని బ్లడ్ బ్యాంక్ ద్వారా అదుకున్నట్లు పేర్కొన్నారు. స్వచ్ఛంద రక్తదాన శిబిరాల ద్వారా రక్తాన్ని సేకరించి ఆదుకొన్న ఘనత ఆయనదని, ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఒకే రోజు ఇరవై రక్తదాన శిబిరాలు నిర్వహించి 2500 యూనిట్ల రక్తాన్ని సేకరించి రికార్డు సృష్టించారన్నారు. జిల్లా పునర్విభజన అనంతరం వనపర్తి జిల్లా చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించి తనదైన ముద్రతో రెడ్ క్రాస్ కార్యక్రమాలను ముందుకు నడిపారని తెలిపారు. 2020 కరోనా విపత్తు సమయంలో రక్తనిధి కేంద్రాలలో రక్తనిల్వలు లేని సమయంలో రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీ స్త్రీలకు అప్పటి కలెక్టర్ అనుమతితో రాష్ట్రంలో కరోనా విపత్తు లాక్డౌన్ సమయంలో రాష్ట్రంలోనే మొదటి రక్తదాన శిబిరం ఏప్రిల్ 14, 2020 అమర్చింతలో నిర్వహించి దాని ద్వారా సేకరించిన రక్తాన్ని మన జిల్లాలోనే కాకుండా ఇతర జిల్లాలలోని ఆసుపత్రులకు కూడా రక్తాన్ని అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ విషయమై గవర్నర్ ప్రశంశలు అందుకు న్నారన్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు దృష్టిలో ఉంచుకొని వారికి నాణ్యమైన మందులు అందించే లక్ష్యంతో 2017 లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ సహకారంతో వనపర్తి పట్టంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నూతన భవనాన్ని నిర్మించి రోగులకు తక్కువ ధరలో నాణ్యమైన మందులు అందించేందుకు జెనారిక్ షాప్ ప్రారంభించారన్నారు. 2022 సంవత్సరంలో మాత శిశు సంక్షేమ ఆసుపత్రి ప్రాంగణంలో జనరిక్ షాప్ లను ప్రారంభించారని, అలాగే అమర్చింత కొత్తకోట లో కూడా జనరిక్ షాప్ లను ప్రారంభించారు. సుదీర్ఘకాలం పాటు సేవలందించి వారి సంతానం వారి యోగా క్షేమాలకు వారితోపాటు అమెరికా, సౌదీ అరేబియా లో శేష జీవితం గడపాలని కోరినా తన సేవా కార్యక్రమాలకే ప్రాధాన్యతనిచ్చి జిల్లా లోనే ఉండి రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చారని, ఇలాంటి మహనీయుని ఆశయాలు అందరూ కొనసాగించాలని, వారు భౌతికంగా మనకు దూరమైనా వారి సేవలు ఎప్పటికీ గుర్తుండి పోతాయని అన్నారు. వీరియొక్క సేవలకు ఎన్నో జాతీయ, రాష్ట్ర పురస్కారాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ చైతన్య గౌడ్, డిప్యూటీ సూపరింటెండెంట్ రంగా రావు, ఆర్ ఎం ఓ శివ ప్రసాద్, ప్రభాకర్, రెడ్ క్రాస్ జిల్లా సభ్యులు మొహమ్మద్ అమర్, సయ్యద్ కలామ్ పాష, ఆర్. రాజేందర్ కుమార్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది లక్ష్మీపతి, ఎస్.కే మొహమ్మద్, వహీద్, ఫిరోజ్, ఐ సి టి సి కౌన్సిలర్ బండారు శ్రీనివాసులు, నిస్వార్థ ఫౌండేషన్ అధ్యక్షులు పి అరవింద్ పాల్గొన్నారు.